FOR ADS.......
ఆకాంక్ష
CONTACT :
8333818121

TGTEL/25/A1964
# తొలి ఆకాంక్ష
తెలుగు సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను

ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో
భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట,
జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..

సంప్రదించండి...
8333818121
ఎడిటర్ పెనగొండ సతీష్
తొలి ఆకాంక్ష akankshanews.com

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :129 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజిలు : 08, వెల. 5రూ/ మంగళవారం- 30 -డిసెంబర్ - 2025

## రాష్ట్రంలో ఈ ఏడాది క్రైమ్ రేట్ తగ్గింది

2025లో పోలీసుల పనితీరుపై నివేదికను ప్రవేశపెట్టిన డీజీపీ

ఈ ఏడాది నేరాలు తగ్గుముఖం పట్టాయన్న డీజీపీ

రోడ్డు ప్రమాదాలు, మహిళలపై హింస కేసులు తగ్గినట్లు వెల్లడి



అమరావతి: రాష్ట్రంలో ఈ ఏడాది నేరాలు తగ్గుముఖం పట్టినట్లు రాష్ట్ర డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా తెలిపారు. 2025లో పోలీసుల పనితీరుపై నివేదికను డీజీపీ ప్రవేశపెట్టారు. ఏపీలో ఈ ఏడాది రోడ్డు ప్రమాదాలు తగ్గినప్పటికీ అనుకున్న లక్ష్యాలకు చేరలేదన్నారు. గ్రామస్థాయిలో పోలీసులు చేపట్టిన చర్యలతో మహిళలపై హింస, ఎస్సీ, ఎస్టీలపై నేరాలు తగ్గాయని వివరించారు. సైబర్ క్రైమ్స్ బాగా పెరిగాయని వెల్లడించారు. చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మిగతా..2లో

## కాలేజీ విద్యార్థులు బెట్టింగ్ వేసుకుని మరీ బాలకృష్ణ సినిమాలు చూస్తున్నారు



సీనియర్ ఎన్టీఆర్‌ను మరిపించేలా బాలకృష్ణ నటన ఉందన్న బండి సంజయ్

బాలకృష్ణ ను చూస్తే పరమేశ్వరుడే ప్రత్యక్షమయ్యాడనిపించిందని వ్యాఖ్య

బోయపాటి శ్రీను సమాజానికి ఉపయోగపడే చిత్రాలు చేస్తుంటారన్న బండి సంజయ్

హైదరాబాద్: బాలక ృష? సినిమాలను నేడు కాలేజీ విద్యార్థులు సైతం బెట్టింగ్‌లు వేసి చూస్తున్నారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. మిగతా..2లో

## అసెంబ్లీలో కేసీఆర్ కు రేవంత్ పలకరింపుపై కేటీఆర్ స్పందన



- తెలంగాణ తెచ్చిన నాయకుడిగా కేసీఆర్ జనం గుండెల్లో ఉన్నారని వ్యాఖ్య
- నన్ను తిడితే పడతానేమో.. కేసీఆర్ ను తిడితే సహించబోనని వార్నింగ్
- రేవంత్ రెడ్డి దోపిడీని అడ్డుకుంటున్నందుకే నన్ను తిడుతున్నారని కేటీఆర్ విమర్శ

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ సమావేశాల సందరరేగా

# కేసీఆర్, నేను మాట్లాడుకున్నది మీకెలా చెబుతాను

- ఆసుపత్రికి వెళ్లి కూడా కేసీఆర్‌ను కలిశానని గుర్తు చేసిన రేవంత్ రెడ్డి
- బీఆర్ఎస్ తన ఉనికిని కాపాడుకునే పనిలో ఉందని వ్యాఖ్యలు
- సభలో ప్రతిపక్షాలకు కౌంటర్ ఇచ్చేందుకు మంత్రులు సిద్ధం కావాలని దిశానిర్దేశం



హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో తాను మాట్లాడిన విషయాలు మీకెలా చెబుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు అసెంబ్లీకి హాజరైన కేసీఆర్ కొద్ది నిమిషాల్లోనే వెళ్లిపోయారు. శాసనసభ ప్రారంభం కాగానే రేవంత్ రెడ్డి, కేసీఆర్ వద్దకు వెళ్లి కరచాలనం చేసి ఆయన క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ సభలో రెండు నిమిషాలు మాత్రమే ఉన్నారు. అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్‌ను అసెంబ్లీలో మర్యాదపూర్వకంగా కలిశానని తెలిపారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ప్రతి సభ్యుడిని తాము గౌరవిస్తామని, కేసీఆర్‌ను ఈరోజే కాకుండా, ఆసుపత్రిలో ఉన్నప్పుడు కూడా కలిశానని గుర్తు చేశారు. అసెంబ్లీ నుంచి ఆయన వెంటనే ఎందుకు వెళ్లారో కేసీఆర్‌నే అడగాలని అన్నారు. మీరిద్దరు ఏం మాట్లాడుకున్నారని విలేకరులు ప్రశ్నించగా, తామిద్దరం మాట్లాడుకున్నది మీకెలా చెబుతామని బదులిచ్చారు. ప్రస్తుతం బీఆర్ఎస్ తన ఉనికిని కాపాడుకునే ప్రయత్నంలో

మిగతా..2లో

## సమయం సరిపోదు... 15 రోజులు కావాలి

- బీఏసీ సమావేశానికి హాజరైన హరీశ్ రావు
- రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని వ్యాఖ్య
- వారం రోజుల్లో అన్ని సమస్యలపై చర్చించడం సాధ్యం కాదన్న హరీశ్
- అసెంబ్లీ సమావేశాలు ఎక్కువ రోజులు జరపాలని సూచన



హైదరాబాద్: తెలంగాణ శాసనసభ శీతాకాల సమావేశాల బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ తరపున మాజీ మంత్రి హరీశ్ రావు హాజరయ్యారు. సభ నిర్వహణపై ప్రభుత్వం ముందు ఆయన పలు కీలక డిమాండ్లు ఉంచారు. ముఖ్యంగా ప్రజల సమస్యలను విస్త ృతంగా చర్చించాలంటే అసెంబ్లీ సమావేశాలు ఎక్కువ రోజుల పాటు జరగాల్సిందేనని ఆయన అన్నారు. బీఏసీ సమావేశం అనంతరం హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ... మిగతా..2లో

## శాంతాక్లాజ్ ‘పుతిన్’ మోదీకి ఫైటర్ జెట్..



- రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ‘శాంతాక్లాజ్’గా ప్రపంచ దేశాధినేతలకు కానుకలు పంపినట్లుగా ఆ వీడియోను రూపొందించారు.
- పుతిన్ శాంతాక్లాజ్ వేషధారణలో గిఫ్ట్ బ్యాగ్ పట్టుకుని వస్తున్నట్లుగా వీడియో మొదలవుతుంది.

## బంగ్లాదేశ్ చొరబాటుదారులు దేశంలో ఎక్కడున్నా పంపించేస్తాం

బంగ్లాదేశీయులు ఇక్కడి వారిపై బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం

- అసోంలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడిన అమిత్ షా
- అలాంటి వారిని కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకుగా భావిస్తోందని ఆరోపణ



ఢిల్లీ : భారతదేశంలో ఎక్కడ ఉన్నా బంగ్లాదేశ్ చొరబాటుదారులను వెనక్కి పంపిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. అసోంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, సరిహద్దులు దాటి రాష్ట్రంలోకి చొరబడిన బంగ్లాదేశీయులు ఇక్కడి ప్రజల సంస్కృతి, గుర్తింపులకు ముప్పుగా పరిణమిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వారిని ఓటు బ్యాంకుగా చూస్తోందని ఆయన ఆరోపించారు. ఆ ఓటు బ్యాంకును కాపాడుకునేందుకు ప్రతిపక్ష కూటమి ఓటరు జాబితా ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తోందని విమర్శించారు.

## బీజేపీ ‘విద్వేషం’ వల్లే ఆ విద్యార్థి బలి- మనం డెడ్ సోసైటీలా మారకూడదు

త్రిపుర విద్యార్థి ఏంజెల్ చక్మా హత్య - కేంద్రంపై విరుచుకుపడ్డ రాహుల్ గాంధీ

విషపూరిత కంటెంట్ వల్లే ఈ ఘోరాలు - ఈశాన్య భారతీయులకు అండగా ఉంటామని హామీ



ఢిల్లీ : దేహ్రాదూన్?లో త్రిపుర విద్యార్థి ఏంజెల్ చక్మా హత్యపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. ఇది ముమ్మాటికీ జాతి వివక్షతో కూడిన విద్వేషపూరిత నేరమేనని ఆయన మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం సమాజంలో విద్వేషాన్ని సాధారణీకరిస్తోందని, అందుకే ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మన కళ్ల ముందే తోటి భారతీయులపై దాడులు జరుగుతుంటే, మనం ఏమీ పట్టనట్లుగా “డెడ్ సోసైటీ”లా చూస్తూ ఉండిపోకూడదని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం నాడు రాహుల్ గాంధీ ఈ ఘటనపై మిగతా..2లో

## భారత్-న్యూజిలాండ్ మూడో టీ20 టికెట్లపై ప్రకటన



- జనవరి 25న గౌహతి వేదికగా జరగనున్న మ్యాచ్
- గురువారం సాయంత్రం 4 గంటల నుంచి టికెట్ల అమ్మకాలు
- సిరీస్‌లో భాగంగా విశాఖపట్నంలోనూ ఒక మ్యాచ్

ఢిల్లీ : భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య జరగనున్న మూడో టీ20 మ్యాచ్ టికెట్ల అమ్మకాలపై అస్సాం క్రికెట్ అసోసియేషన్ కీలక ప్రకటన చేసింది. గౌహతిలోని ఏసీఏ స్టేడియం వేదికగా జనవరి 25న ఈ మ్యాచ్ జరగనుండగా, దీనికి సంబంధించిన టికెట్లు మిగతా..2లో

## ఏపీ క్యాబినెట్ సమావేశంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి భావోద్వేగం



- అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఉన్న రాయచోటి
- ఇకపై అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లె
- మంత్రిని ఓదార్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- రాయచోటి అభివ ృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని సీఎం హామీ

## ప్రజాస్వామ్య పరిణతికి నిదర్శనం
# అసెంబ్లీలో ఆత్మీయ పలకరింపు



తరిగొప్పుల: తెలంగాణ శాసనసభ వేదికగా సోమవారం చోటుచేసుకున్న ఒక ద ృశ్యం రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త చర్చకు దారితీసింది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) వద్దకు వెళ్లి ఆత్మీయంగా పలకరించడం కేవలం ఒక మర్యాదపూర్వక చర్య మాత్రమే కాదు, అది ఆరోగ్యకరమైన రాజకీయ వాతావరణానికి శుభసూచకం.

### విభేదాలు సిద్ధాంతాలకే.. వ్యక్తులకు కాదు

రాజకీయాల్లో విమర్శలు, ప్రతివిమర్శలు సహజం. సభలో ప్రజా సమస్యలపై వాదోపవాదాలు జరగడం ప్రజాస్వామ్య లక్షణం. అయితే, సభ వెలుపల లేదా సభ విరామ సమయంలో అధికార, ప్రతిపక్ష నేతలు పరస్పరం పలకరించుకోవడం మన రాజకీయ సంప్రదాయంలోని గొప్పతనాన్ని చాటిచెబుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రతిపక్ష నేత సీటు వద్దకు వెళ్లి యోగక్షేమాలు అడగడం ద్వారా, ‘రాజకీయ వైరం కేవలం సిద్ధాంతపరమైనదే తప్ప, వ్యక్తిగత ద్వేషం కాదు’ అనే బలమైన సందేశాన్ని ప్రజల్లోకి పంపారు.

### హుందాతనానికి నిలువుటద్దం

తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలోనూ, ఆ తర్వాత రాష్ట్ర నిర్మాణంలోనూ కీలక పాత్ర పోషించిన సీనియర్ నాయకుడు కేసీఆర్ అనుభవాన్ని గౌరవించడం, అదే సమయంలో కొత్త బాధ్యతలు చేపట్టిన యువ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన హుందాతనాన్ని చాటుకోవడం అభినందనీయం. ఈ తరహా పలకరింపులు శాసనసభలో మిగతా..2లో

## జిల్లాల పునర్విభజనలో తెరపైకి కొత్త ప్రతిపాదనలు

- కేబినెట్ భేటీలో తీసుకున్న నిరయాలు వివరించిన మంత్రులు
- 9 జిల్లాల్లో మార్పులు లేవు, 17 జిల్లాల్లో మార్పులు జరిగాయన్న మంత్రి అనగాని
- రాష్ట్రంలో మొత్తం 25 మార్పులు చేశామని వెల్లడి



అమరావతి : క్యాబినెట్‌లో 24 అంశాలను చర్చించి ఆమోదం తెలిపినట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రాష్ట్ర క్యాబినెట్ నిర?యాలను మంత్రులు నాదెండ్ల మనోహర్, సత్యకుమార్‌తో కలిసి అనగాని వెల్లడించారు. సాంఘిక సంక్షేమ శాఖలో రుణాలు తీసుకున్న వారికి ఉపశమనం కల్పించామన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## ప్రజాస్వామ్య పరిణతికి నిదర్శనం
# అసెంబ్లీలో ఆత్మీయ పలకరింపు

ఉద్రిక్తతలను తగ్గించడమే కాకుండా, ప్రజాప్రతినిధుల మధ్య అర్థవంతమైన చర్చలకు మార్గం సుగమం చేస్తాయి.

### కేడర్‌కు దిశానిర్దేశం

రాజకీయ నాయకుల మధ్య ఉండే ఈ సానుకూల ధోరణి కింది స్థాయి కార్యకర్తలపై కూడా ప్రభావం చూపుతుంది. సోషల్ మీడియా యుగంలో ద్వేషపూరిత రాజకీయాలు పెరుగుతున్న తరుణంలో, అగ్రనేతలు ఇలా కలిసి కనిపించడం వల్ల క్షేత్రస్థాయిలో ఘర్షణ వాతావరణం తగ్గుతుంది. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం కూడా ప్రభుత్వంలో భాగమేనని, రాష్ట్రాభివ ృద్ధిలో అందరి భాగస్వామ్యం అవసరమని ఈ ద ృశ్యం గుర్తుచేస్తోంది. రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం కావాలి. పాలనలో, ప్రజా సమస్యల పరిష్కారంలో అందరూ ఒక్కటిగా సాగాలి. అసెంబ్లీలో కనిపించిన ఈ 'స్నేహపూర్వక స్ఫూర్తి' కేవలం ఒకరోజు ముచ్చటగా మిగిలిపోకుండా, మున్ముందు కూడా కొనసాగాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఇలాంటి ఆరోగ్యకరమైన వాతావరణమే బంగారు తెలంగాణ నిర్మాణానికి అసలైన పునాది.

## బంగ్లాదేశ్ చొరబాటుదారులు
# దేశంలో ఎక్కడున్నా పంపించేస్తాం

అసోంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఏళ్లు అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని దుయ్యబట్టారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రజల సాంస్కృతిక గుర్తింపును కాపాడటంతో పాటు రాష్ట్ర సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించిందని తెలిపారు. బంగ్లాదేశ్ చొరబాటుదారులు ఆక్రమించుకున్న లక్షకు పైగా బిఘాల భూమిని ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విడిపించిందని కొనియాడారు. రాష్ట్రంలో పాతుకుపోయిన చొరబాటుదారులను పూర్తిగా నిర్మూలించడానికి బీజేపీకి మరో అవకాశం ఇవ్వాలని కోరారు. గత 11 ఏళ్లలో బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలోని పలు మిలిటెంట్ సంస్థలతో శాంతి ఒప్పందం చేసుకుందని గుర్తు చేశారు.

## జిల్లాల పునర్విభజనలో తెరపైకి కొత్త ప్రతిపాదనలు

స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఆమోదించామన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు జిల్లాల ఏర్పాటులో మార్పులు, చేర్పులు చేసినట్లు తెలిపారు. 9 జిల్లాల్లో మాత్రం ఎలాంటి మార్పులు చేయలేదని, 17 జిల్లాల్లో కొన్ని మార్పులు చేసినట్లు వెల్లడించారు. ప్రజల కోరిక మేరకు డివిజన్లు, మండలాలు మార్చామన్నారు. గత ప్రభుత్వం సరిగా ఆలోచించకుండా జిల్లాల విభజన చేసిందని విమర్శించారు. పోలవరం పరిసర ప్రాంతాలను అభివ ృద్ధి చేస్తామని చెప్పారు. రాయచోటిని మరింత అభివ ృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారని తెలిపారు. మంత్రి మండిపల్లిని పిలిచి సీఎం చంద్రబాబు ఓదార్చారని అనగాని వెల్లడించారు. గతంలో పారదర్శకంగా చేసుంటే ఈ సమస్యలు వచ్చేవి కావని మంత్రులు నాదెండ్ల, సత్యకుమార్ వ్యాఖ్యానించారు. కేంద్రం నుంచి సంపూర? మద్దతు: "ఆర్థిక సమస్యలు ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం ముందుకెళ్తున్నాం. గతంలో జరిగిన విధ్వంసకర చర్యలను సరి చేస్తున్నాం. మహిళలకు ఆర్థిక స్వేఛ్ఛకల్పించే దిశగా అనేక కార్యక్రమాలు చేపట్టాం. మౌలిక వసతుల కోసం దాదాపు రూ. 3 లక్షల కోట్లను ఖర్చు చేస్తున్నాం. కొప్పర్తి, ఓర్వకల్లుకు పెట్టుబడులు భారీగా వస్తున్నాయి. మచిలీపట్నం నుంచి హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ వరకు రోడ్డు వెళ్తుంది. కేంద్రం నుంచి సంపూర? సహకారం అందుతోంది. గత ప్రభుత్వం మాదిరిగా పథకాలకు తమ పేర్లను కాకుండా మహనీయుల పేర్లను పెడుతున్నాం. దీనిపైనా మంత్రివర్గంలో చర్చ జరిగింది" అని మంత్రి సత్యకుమార్ తెలిపారు. " కేబినెట్‌లో 24 అంశాలపై చర్చించి ఆమోదించాం. జిల్లాల పునర్విభజనపై కేబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించాం. 9 జిల్లాల్లో మార్పులు లేవు, 17 జిల్లాల్లో మార్పులు జరిగాయి. రాష్ట్రంలో మొత్తం 25 మార్పులు చేశాం. మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, యర్రగొండపాలెం కలిపి జిల్లా చేశాం. తిరుపతిలో కలవాలని రైల్వేకోడూరు ప్రజలు ఎప్పట్నుంచో కోరుతున్నారు. బనగానపల్లె, అద్దరోడ్డును డివిజన్లగా ఏర్పాటు చేస్తున్నాం. చేర్పులు, మార్పులన్నీ జనవరి 1 నుంచి అమల్లోకి వస్తాయి. అన్నమయ్య జిల్లా పేరు అలాగే ఉంటుంది, జిల్లా కేంద్రం మాత్రం మదనపల్లె. గతంలో పారదర్శకంగా చేసుంటే ఈ సమస్యలు వచ్చేవి కావు. రాయచోటిని మరింత అభివ ృద్ధి చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. పరిపాలనా సౌలభ్యం, ప్రజల ఆకాంక్షల మేరకే ఈ మార్పులు తెచ్చాం

## ఏపీ క్యాబినెట్ సమావేశంలో
# మంత్రి రాంప్రసాద్ రెడ్డి భావోద్వేగం

అమరావతి : ఆంధ్రప్రదేశ్ క్యాబినెట్ సమావేశంలో సోమవారం అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. రవాణా, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్ర భావోద్వేగానికి గురై కన్నీటిపర్యంతమయ్యారు. అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటిని మార్చి, అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లెను చేర్చే ప్రతిపాదనపై చర్చ జరుగుతున్నప్పుడు ఈ సంఘటన జరిగింది. సమావేశంలో ఈ అంశం ప్రస్తావనకు రాగానే మంత్రి రాంప్రసాద్ రెడ్డి తీవ్ర ఆవేదనకు లోనయ్యారు. తన నియోజకవర్గ కేంద్రం ప్రాధాన్యం కోల్పోతుందనే ఆందోళనతో ఆయన భావోద్వేగాన్ని ఆపుకోలేకపోయారు. వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి రాంప్రసాద్ రెడ్డిని స్వయంగా ఓదార్చారు. రాయచోటిని జిల్లా కేంద్రంగా కొనసాగించడంలో ఉన్న సాంకేతిక ఇబ్బందులను, పరిపాలనాపరమైన సవాళ్లను సీఎం ఆయనకు వివరించారు. అదే సమయంలో, రాయచోటి అభివ ృద్ధి విషయంలో ఎలాంటి ఆందోళన వద్దని భరోసా ఇచ్చారు. "రాయచోటి అభివ ృద్ధి బాధ్యతను నేను ప్రత్యేకంగా చూసుకుంటాను" అని చంద్రబాబు హామీ ఇచ్చినట్లు తెలిసింది. ప్రస్తుతం రాంప్రసాద్ రెడ్డి రాయచోటి నియోజకవర్గం నుంచే ఎమ్మెల్యేగా గెలిచి, మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. క్యాబినెట్ సమావేశంలో చోటుచేసుకున్న ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది.

## కేసీఆర్, నేను మాట్లాడుకున్నది మీకెలా చెబుతాను

ఉందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. సభలో ప్రతిపక్షాల విమర్శలకు ధీటుగా సమాధానం చెప్పేందుకు మంత్రులు సిద్ధంగా ఉండాలని సూచించారు. జిల్లాల వారీగా మంత్రులు ఎదురుదాడికి సిద్ధం కావాలని అన్నారు. సభలో పాయింట్ ఆఫ్ ఆర్డర్‌కు ప్రాధాన్యత ఉంటుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రతిపక్షం అడిగే ప్రతి ప్రశ్నకు సమాధానం ఇవ్వాలని సూచించారు. జనవరి 4 వరకు సభ జరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు.

## సమయం సరిపోదు... 15 రోజులు కావాలి

రాష్ట్రంలో ప్రస్తుతం అనేక ప్రజా సమస్యలు ఉన్నాయని, వాటన్నింటినీ సమగ్రంగా చర్చించాలంటే కనీసం 15 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాల్సిందేనని బీఆర్ఎస్ డిమాండ్ చేసిందన్నారు. కేవలం వారం రోజుల్లోనే అన్ని అంశాలపై చర్చించడం సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను పక్కన పెట్టి మూడు లేదా నాలుగు రోజుల్లో సభను ముగించడం సరికాదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మరోవైపు, ప్రస్తుతానికి ఒక వారం రోజుల పాటు సమావేశాలు నిర్వహించేందుకు అంగీకరించినట్లు ప్రభుత్వం తెలిపింది. అయితే, సమావేశాల సమయంలో పరిస్థితులను బట్టి అవసరమైతే మరిన్ని రోజులు పొడిగించే అంశంపై మరోసారి బీఏసీ సమావేశం నిర్వహించి నిర?యం తీసుకుంటామని ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు హరీశ్ రావు వెల్లడించారు. దీంతో అసెంబ్లీ సమావేశాలు మొత్తం ఎన్ని రోజులు జరుగుతాయన్న దానిపై ఇంకా పూర్తి స్పష్టత రావాల్సి ఉంది. ఇదిలా ఉండగా, నదీ జలాల అంశంపై సభలో ఇప్పటికే రాజకీయ వేడి మొదలైంది. ఈ అంశంపై ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వడానికి సిద్ధమవుతుండగా, ప్రతిపక్ష బీఆర్ఎస్ కూడా తమకూ అదే అవకాశం ఇవ్వాలని బీఏసీ సమావేశంలో డిమాండ్ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివ ృద్ధి పనులు, నీటి ప్రాజెక్టుల వివరాలను ప్రజలకు వివరించేందుకు తమకు కూడా సమాన అవకాశాలు కల్పించాలని హరీశ్ కోరారు.

## కాలేజీ విద్యార్థులు బెట్టింగ్ వేసుకుని
# మరీ బాలకృష్ణ సినిమాలు చూస్తున్నారు

ఆయన అఖండ-2 సినిమా వీక్షించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ, బాలకృష్ణ నటన సీనియర్ ఎన్టీఆర్‌ను గుర్తుకు తెచ్చేలా ఉందని అన్నారు.బాలకృష్ణలో సీనియర్ ఎన్టీఆర్‌ను చూసుకుంటున్నామని ఆయన అన్నారు. అఖండ-2 సినిమాలో బాలకృష్ణ ను చూస్తే పరమేశ్వరుడే సాక్షాత్కరించినట్లు అనిపించిందని తెలిపారు. ఈ చిత్రం చూసి ఎంతో సంతోషించానని అన్నారు. బోయపాటి శ్రీను సంచలనాలకు మారుపేరని, ఆయన ఏ సినిమా చేసినా సమాజానికి ఉపయోగపడేలా ఉంటుందని కొనియాడారు. పరమేశ్వరుడు బోయపాటిలో ఆవహించి ఈ సినిమాను తీయించి ఉంటారని సంజయ్ అన్నారు. అఖండ-2 సినిమా చూసిన తర్వాత, ఇన్నాళ్లు తన జీవితాన్ని, సమయాన్ని వ ృథా చేసుకున్నానని అనిపించిందని తెలిపారు. ఇప్పటికైనా మిగిలిన జీవితాన్ని దేశం కోసం, ధర్మం కోసం అంకితం చేయాలని ఆలోచన కలిగించే చిత్రమిదని ఆయన అన్నారు.

## భారత్-న్యూజిలాండ్ మూడో టీ20 టికెట్లపై ప్రకటన

ఈ గురువారం నుంచి అందుబాటులోకి రానున్నాయని సోమవారం వెల్లడించింది. ఏసీఏ సీఈవో ప్రీతమ్ మహంత మాట్లాడుతూ.. "గురువారం సాయంత్రం 4 గంటల నుంచి ప్రత్యేకంగా 'బుక్‌మైషో' ద్వారా టికెట్లు విక్రయిస్తాం. టికెట్ బుక్ చేసుకున్న ప్రేక్షకులకు ఎం-టికెట్ వస్తుంది. దీని ద్వారా ఎలాంటి ఇబ్బంది లేకుండా సులభంగా స్టేడియంలోకి ప్రవేశించవచ్చు" అని తెలిపారు. ఎక్కువ మంది క్రికెట్ అభిమానులు మ్యాచ్‌ను వీక్షించేందుకు వీలుగా టికెట్ల ధరలను అందుబాటులో ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు టికెట్ ధర రూ. 500 కాగా, ఇతర కేటగిరీల టికెట్లు రూ. 1,000 నుంచి ప్రారంభమవుతాయని వివరించారు. 2026 టీ20 ప్రపంచకప్‌కు సన్నాహాల్లో భాగంగా ఈ సిరీస్‌ను నిర్వహిస్తున్నారు.

# ప్రజాభీష్టం మేరకు జిల్లాల పునర్వ్యవస్థీకరణకు క్యాబినెట్ ఆమోదం



వివరించారు. సమావేశం అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడుతూ, ప్రజాభీష్టం మేరకే ఈ నిర్ణయాలు తీసుకున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 17 జిల్లాల్లో మార్పులు జరిగాయని, 9 జిల్లాలను యథాతథంగా కొనసాగించనున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, యర్రగొండపాలెం ప్రాంతాలను కలిపి ఒక మార్కాపురం జిల్లాగా ఏర్పాటు చేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని వివరించారు. అలాగే, బనగానపల్లె, అద్దరోడ్డును కొత్త రెవెన్యూ డివిజన్లుగా ఏర్పాటు చేయనున్నారు. అన్నమయ్య జిల్లా పేరు అలాగే ఉన్నప్పటికీ, జిల్లా కేంద్రాన్ని రాయచోటి నుంచి మదనపల్లెకు మారుస్తున్నట్లు ప్రకటించారు. పెనుగొండ పేరును 'వాసవీ పెనుగొండ'గా మార్చే ప్రతిపాదనకు కూడా ఆమోదం లభించింది. గత ప్రభుత్వం ఎలాంటి శాస్త్రీయత, ప్రజాభిప్రాయం లేకుండా జిల్లాల విభజన చేపట్టిందని, దానివల్ల తలెత్తిన సమస్యలను ఇప్పుడు సరిదిద్దుతున్నామని మంత్రులు నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ విమర్శించారు. పారదర్శకంగా వ్యవహరించి ఉంటే ఈ గందరగోళం ఉండేది కాదన్నారు. పోలవరం పరిసర ప్రాంతాలతో పాటు, రాయచోటిని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని అనగాని తెలిపారు. మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ, రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీల అమలులో వెనకడుగు వేయబోమని స్పష్టం చేశారు. మౌలిక వసతుల కల్పనకు రూ.3 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నామని, కొప్పర్తి, ఓర్వకల్లు వంటి ప్రాంతాలకు పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని తెలిపారు. మచిలీపట్నం నుంచి హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ వరకు రహదారి నిర్మాణం జరుగుతోందని, కేంద్రం నుంచి రాష్ట్రానికి పూర్తి సహకారం అందుతోందని ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలా కాకుండా, పథకాలకు మహనీయుల పేర్లు పెడుతున్నామని, ఈ అంశంపై కూడా క్యాబినెట్‌లో చర్చ జరిగిందని ఆయన పేర్కొన్నారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణతో పాటు, సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా రుణాలు తీసుకున్న వారికి ఉపశమనం కల్పించడం, ప్రభుత్వ కార్యాలయాల్లో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడం, విశాఖపట్నంలో ఆసుపత్రి నిర్మాణానికి భూమి కేటాయింపు వంటి ఇతర కీలక నిర్ణయాలకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలతో పరిపాలన ప్రజలకు మరింత చేరువ అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

# రాష్ట్రంలో ఈ ఏడాది క్రైమ్ రేట్ తగ్గింది

మొదటి పేజి తరువాయి

డ్రగ్స్ , గంజాయిని ఇతర రాష్ట్రాల నుంచి రవాణా చేస్తున్న వారిపై నిఘా పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఆ డబ్బు రికవరీ అసాధ్యం : హిడ్మా ఎన్ కౌంటర్?ను పోలీస్?శాఖ విజయంగా, మావోల పరాజయంగా చూడలేమని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా స్పష్టం చేశారు. చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. సైబర్ క్రైమ్, మహిళలపై నేరాలు ఏపీ పోలీసులకు ప్రధాన సవాలు అని వ్యాఖ్యానించారు. డ్రగ్స్, గంజాయి వేరే రాష్ట్రాల నుంచి రవాణా తగ్గించటంపై ఫోకస్ పెట్టాలని అధికారులను ఆదేశించారు. సైబర్ నేరాలపై ఎక్కువగా అవగాహన ప్రజలకు ఉండాలని తెలిపారు. సైబర్ నేరాల్లో డబ్బు కోల్పోతే డబ్బు రికవరీ అసాధ్యంగా మారుతోందని వివరించారు. పోలీసింగ్ విధనంపై వర్క్?షాప్ : గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం రాష్ట్రంలో క్రైం రేటు బాగా తగ్గిందని డీజీపీ వెల్లడించారు. మహిళలకు రక్షణ, మత్తు పదార్థాల రవాణా, సెల్?ఫోన్ల రికవరీ వంటి అనేక వాటిలో మంచి పురోగతి సాధించామన్నారు. నిరంతరం సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఈ నేరాలను మరింత తగ్గించేలా నూతన ఏడాదిలో పోలీసులు పని చేస్తారని స్పష్టం చేశారు. వచ్చే పదేళ్లల్లో పోలీసింగ్ ఎలా ఉంటుదనే దానిపై వర్క్?షాపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలీసు విధుల్లో వచ్చిన మార్పులు, సాంకేతిక పరిజ్ఞానం, ఎలా అందిపుచ్చుకోవాలో వివరిస్తామన్నారు. సంక్రాంతి పండుగ తర్వాత ఈ వర్క్?షాపు ఉంటుందని డీజీపీ వివరించారు. ఇటీవల కీలక కేసులను కూడా ప్రస్తావిస్తూ ఎలా ఛేధించారో వివరిస్తామని తెలిపారు. సరికొత్త పోలీసింగ్ కనిపించేలా ఈ వర్క్షాపు ద్వారా అందరికీ తెలియచేస్తామన్నారు. చట్టానికి అందరూ సమానమేనని వ్యతిరేకంగా వెళ్లేవారిపై చర్యలు ఉంటాయని తేల్చిచెప్పారు. " గతేడాదితో పోలిస్తే ఈసారి రాష్ట్రంలో క్రైమ్ రేట్ చాలా తగ్గింది. మహిళలకు రక్షణ, మత్తుపదార్థాల రవాణా, సెల్‌ఫోన్ల రికవరీలో పురోగతి ఉంది. సాంకేతికత ద్వారా నేరాలను మరింత తగ్గించేలా పోలీసుల చర్యలు ఉంటాయి. పదేళ్లలో పోలీసింగ్ ఎలా ఉంటుందనే దానిపై 2రోజుల వర్క్‌షాపు ఉంటుంది. పోలీసు విధుల్లో మార్పులు, సాంకేతికత అందిపుచ్చుకోవడంపై వివరిస్తాం. సంక్రాంతి పండుగ తర్వాత వర్క్‌షాప్ ఉంటుంది. కీలక కేసులు కూడా ప్రస్తావిస్తూ ఎలా ఛేదించారో వివరిస్తాం. సరికొత్త పోలీసింగ్ కనిపించేలా వర్క్‌షాప్ ద్వారా తెలియజేస్తాం. చట్టానికి అందరూ సమానమే, వ్యతిరేకంగా వెళ్లేవారిపై చర్యలు. సురక్షితమని కొందరు మావోయిస్టులు ఏపీలోకి వచ్చారు. ఎప్పటికప్పుడు నిఘా ఉంచి మావోయిస్టులను పట్టుకున్నాం. సైబర్ నేరాలకు సంబంధించి చైనాలో పెద్ద ముఠాలున్నాయి. మోసం జరిగిన వెంటనే చైనాకు నగదు వెళ్లిపోతోంది. ఇలాంటి కేసుల్లో నగదు వాపస్ అనేది కష్టమైన పని. ఇలాంటి మోసాల పట్ల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి. మహిళలకు రక్షణ, గంజాయి రవాణా, నేరాల నియంత్రణకు ప్రాధాన్యం." - హరీష్ కుమార్ గుప్తా, రాష్ట్ర డీజీపీ



వారిపై పీడీ యాక్ట్?లు : పేకాట క్లబ్బుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా హెచ్చరించారు. పీడీ యాక్ట్?లు నమోదు చేసే వరకు వెళ్తామన్నారు. హైకోర్టు ఆదేశాలు ఉండచ్చు, కానీ ఇల్లీగల్?గా పేకాట ఆడాలని ఉండదన్నారు. డ్రగ్స్ అమ్మకాలకు సంబంధించి బెంగుళూరు ఇతర రాష్ట్రాల్లో ఉన్న లింకులను బ్రేక్ చేసేందుకు విచారణ చేస్తున్నట్లు తెలిపారు. గంజాయి సరఫరా అమ్మకాలపై 12 రాష్ట్రాలు, 343 మంది పాత్ర ఉందని వారిపై నిరంతర నిఘా పెట్టీ అమ్మకాలు అరికట్టే దశగా చర్యలు చేపట్టామన్నారు.

# బీజేపీ 'విద్వేషం' వల్లే ఆ విద్యార్థి బలి- మనం డెడ్ సొసైటీలా మారకూడదు

మొదటి పేజి తరువాయి



### అసలేం జరిగిందంటే?

పోలీసులు తెలిపిన వివరాల మేరకు, ఉత్తరాఖండ్‌లోని దేహ్రాదూన్‌లో డిసెంబర్ 9న ఈ దారుణం జరిగింది. త్రిపుర రాష్ట్రానికి చెందిన ఏంజెల్ చక్మా, అతని సోదరుడు మైఖేల్ చక్మా దేహ్రాదూన్‌లో ఉంటూ చదువుకుంటున్నారు. వారు ప్రేమ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నందా చౌకి సమీపంలో నివసిస్తున్నారు. డిసెంబర్ 9వ తేదీ సాయంత్రం వారు పని నిమిత్తం సెలక్వి ప్రాంతానికి వెళ్లారు. అక్కడ కొంతమంది స్థానిక యువకులతో వారికి వాగ్వాదం జరిగింది. ఆ గొడవలో దుండగులు రెచ్చిపోయారు. కత్తులు, రాళ్లతో వారిపై విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ దాడిలో ఏంజెల్ చక్మా, మైఖేల్ చక్మా తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే వారిని ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఏంజెల్ చక్మా రెండు రోజుల క్రితం మరణించారు.

### రాహుల్ గాంధీ ఫైర్

ఈ ఘటన గురించి తెలిసిన వెంటనే రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా తన ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ తీరును ఎండగట్టారు. "ఏంజెల్ చక్మా, అతని సోదరుడు మైఖేల్‌పై జరిగిన దాడి విద్వేష నేరం. విద్వేషం అనేది రాత్రికి రాత్రే పుట్టుకురాదు. గత కొన్నేళ్లుగా విషపూరితమైన కంటెంట్ ద్వారా, బాధ్యతారహితమైన కథనాల ద్వారా యువత మెదళ్లలో విషం నింపుతున్నారు. అధికారంలో ఉన్న బీజేపీ నాయకత్వం ఈ విద్వేషాన్ని సాధారణీకరించేసింది. అందుకే అమాయకులు బలవుతున్నారు" అని రాహుల్ ధ్వజమెత్తారు.

### గౌరవం, ఐక్యతే మన పునాది

భారతదేశం విలువల గురించి రాహుల్ గుర్తు చేశారు. "భారతదేశం గౌరవం, ఐక్యత అనే పునాదులపై నిర్మితమైంది. భయం, దూషణలపై కాదు. ఇది ప్రేమ, వైవిధ్యం కలిగిన దేశం. మన తోటి భారతీయులపై దాడులు జరుగుతుంటే చూస్తూ ఊరుకునే 'డెడ్ సోసైటీ'లా మనం మారకూడదు. మన దేశం ఎటువైపు వెళ్తోందో మనం ఒకసారి ఆలోచించుకోవాలి. ఈ పోకడలను మనం కచ్చితంగా ఎదుర్కోవాలి" అని ఆయన హెచ్చరించారు.

### ఈశాన్య ప్రజలకు భరోసా

ఈ కష్ట సమయంలో చక్మా కుటుంబానికి కాంగ్రెస్ అండగా ఉంటుందని రాహుల్ తెలిపారు. "నా ఆలోచనలు చక్మా కుటుంబంతో, త్రిపుర ప్రజలతో ఉన్నాయి. ఈశాన్య రాష్ట్రాల ప్రజలారా, మీరు మా తోటి భారతీయ సోదరసోదరీమణులు. మిమ్మల్ని చూసి మేము గర్వపడుతున్నాం. మీకు అండగా ఉంటాం" అని భరోసా ఇచ్చారు.

### నేపాల్‌కు పారిపోయిన నిందితుడు?

మరోవైపు ఈ కేసులో పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. ఇప్పటివరకు ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. వీరిలో ఇద్దరు మైనర్లు కావడంతో వారిని జువైనల్ హోమ్‌కు (బాల నేరస్థుల గ ృహం) తరలించారు. పరారీలో ఉన్న మరో ప్రధాన నిందితుడి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. అతడి ఆచూకీ తెలిపిన వారికి రూ.25,000 రివార్డు ప్రకటించారు. నిందితుడు నేపాల్ పారిపోయాడన్న అనుమానంతో, అక్కడికి ఒక ప్రత్యేక పోలీసు బ ృందాన్ని పంపించినట్లు ఉత్తరాఖండ్ సీఎం కార్యాలయం తెలిపింది. మొదట హత్యాయత్నం కేసు నమోదు చేసిన పోలీసులు, బాధితుడి మరణంతో దాన్ని హత్య కేసుగా మార్చారు. దేహ్రాదూన్ ఎస్పీ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, చిన్న గొడవ కత్తి దాడికి దారితీసిందని, నిందితులను వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

# అసెంబ్లీలో కేసీఆర్ కు రేవంత్ పలకరింపుపై కేటీఆర్ స్పందన

మొదటి పేజి తరువాయి

అసెంబ్లీకి వచ్చిన విషయం తెలిసిందే. సభలో తన సీటులో కూర్చున్న కేసీఆర్ వద్దకు వెళ్లి మరీ సీఎం రేవంత్ రెడ్డి పలకరించడం, ఆయనతో కరచాలనం చేసి ఆరోగ్యం గురించి వాకబు చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ ఘటనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాజాగా స్పందించారు. ముఖ్యమంత్రి సభలో కేసీఆర్‌ను కలిసేంత సంస్కారం ఉంటే చాలని, అయితే, ఇదే సంస్కారం బయట మాటల్లో కూడా ఉంటే ఇంకా బాగుంటుందని అన్నారు. రాజకీయ ప్రత్యర్థులు ఒకరినొకరు పలకరించుకునేంత సానుకుల వాతావరణం ఉంటే మంచిదేనని పేర్కొన్నారు. తెలంగాణ తెచ్చిన నాయకుడిగా కేసీఆర్ పట్ల రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ గౌరవం ఉందని కేటీఆర్ చెప్పారు.

### రంధ్రాన్వేషణ మానుకోవాలి..

పాలమూరు-రంగారెడ్డి విషయంలో రంధ్రాన్వేషణ మానుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ హితవు పలికారు. కేసీఆర్ కు మంచి పేరు వస్తుందనే పాలమూరు-రంగారెడ్డి పనులను ప్రభుత్వం చేయటంలేదని ఆరోపించారు. దీనివల్ల అంతిమంగా రాష్ట్రానికే నష్టమని చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్ చిత్తశుద్ధిని కాళేశ్వరం విషయంలో చూడాలని అన్నారు. గోదావరిలో నీటి హక్కుల కోసమే కాళేశ్వరం అదనపు టీఎంసీ పనులను కేసీఆర్ చేపట్టారని చెప్పారు. రేవంత్ రెడ్డి దోపిడీని అడుగడుగునా అడ్డుకుంటున్నందుకే నన్ను తిడుతున్నారు.. ఆయన తిట్లే నాకు దీవెనలు అంటూ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ సందరరేగా 'నన్ను తిడితే పడతానేమో కానీ.. కేసీఆర్‌ను అంటే మాత్రం ఎట్టిపరిస్థితుల్లోనూ ఊరుకునేది లేదు' అని హెచ్చరించారు.



### పార్టీని వీడిన వారిని మళ్లీ తీసుకోబోం..


అధికారం కోల్పోగానే, ఆదరించిన పార్టీని వీడిన నేతలను తిరిగి పార్టీలోకి ఆహ్వానించకూడదనేది తన అభిప్రాయమని కేటీఆర్ చెప్పారు. బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి వెళ్లిన నేతల నియోజకవర్గాల్లో ఎన్ని సర్పంచ్ స్థానాలు గెలిచారని ప్రశ్నించారు. నేతల బలంలేకున్నా కూడా బీఆర్ఎస్ కార్యకర్తలు సర్పంచ్‌లను గెలిపించుకున్నారని చెప్పారు.

### క్షేత్ర స్థాయిలో పరిస్థితులు మారాయి..

అసెంబ్లీ ఎన్నికల నాటికి ఇప్పటికి పరిస్థితులు మారాయని కేటీఆర్ చెప్పారు. సర్పంచ్ ఎన్నికల్లో ఎదురైన వ్యతిరేకతను ద ృష్టిలో పెట్టుకునే కాంగ్రెస్ సర్కారు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టడం లేదని విమర్శించారు. ఫైనాన్స్ కమిషన్ నిధుల కోసం.. అదికూడా తప్పనిసరి పరిస్థితుల్లో మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం చెబుతోందని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# నవ కోలాహలం

మీరు మీ పుస్తకం గురించి రీల్ చేస్తారు. అది ఇన్‌స్టాలో ప్లే అవుతుంది. ఆ పుస్తకం మార్కెట్‌లోకి వచ్చేలోపు ఇన్‌స్టా ఇన్‌ఫ్లుయెన్సర్ ఒకడు ఆ పుస్తకాన్ని చూపుతూ, అందులో ఏముందో రివ్యూ చేస్తూ రీల్ చేస్తాడు. తళతళమనే కవర్‌పేజ్‌ను చూపుతూ అతడు ఆ పుస్తకం గురించి చెప్పాడంటే అతన్ని ఫాలో అవుతున్న వారందరికీ సమాచారం చేరినట్టే. ఈ రీల్స్/వీడియోల కింద అమెజాన్ లింకులు ఉంటాయి. రీల్ చూసి ఇంప్రెస్ అయ్యి అమెజాన్ లింక్ క్లిక్ చేశామంటే పుస్తకం మన ముంగిట్లో ఉన్నట్టే. అలా అమ్మకాలు సాగుతున్నాయి ఇప్పుడు. అలా అమ్ముతూ రాయల్టీ చెక్కులు పొందుతున్నారు నేటి యువ రచయితలు. యువతరం వలన, యువతరం చేత, యువతరం కొరకు సాగుతున్న రచనా చమత్క ృతి ఇది. 'తెలుగు కాపాడండి మొర్రో' అనేవాళ్లు ప్రతి కాలంలో ఉన్నట్టే ఈ కాలంలోనూ ఉన్నారు. ఈ కుయ్యో మొర్రోల వల్ల తెలుగు నిలబడదు. కుయ్యో మొర్రో అనకపోతే నశించిపోదు. ప్రతి ఊళ్లో ఇంగ్లిష్ మీడియం స్కూళ్లు, ఊరవతల ఇంజనీరింగ్ కాలేజీ ఉన్న ఈ కాలంలో తెలుగు బాగా మాట్లాడుతూ, చదువుతూ, రాయాలన్న అభిలాష ఉన్న వందల మంది తెలుగు యువతీ యువకులను చూస్తే ఒక మాత ృభాష లేదా జీవభాష ఎలా పదేపదే పునరుత్థానం అవుతూ ఉంటుందా అని ఆశ్చర్యం వేస్తుంది. ఇప్పుడు జరుగుతున్న 'హైదరాబాద్ బుక్‌ఫెయిర్'లో 30 ఏళ్ల లోపు యువతీ యువకులు రాసిన కనీసం 100 తెలుగు పుస్తకాలు ఉన్నాయంటే నమ్ముతారా? ప్రతి సాయంత్రం వారు తూనీగ రెక్కలతో



అక్కడ వాలి, ఆటోగ్రాఫ్‌లు ఇవ్వడం చూస్తున్నారా? కథ, కవిత కాకుండా ఏకంగా మొదలట్టడమే నవల రాసేసి నవలా రచయితలుగా కాలు మీద కాలేసి కూచోవడం గమనిస్తున్నారా? తెలుగు భాషకు వీళు నవ ప్రచారకర్తలు. సాహిత్యానికి అనేక పార్శ్వాలు, లక్ష్యాలు ఉన్నాయి. సాహిత్యాన్ని ఎందుకు సాహిత్యం అంటామో, సాహిత్యం అనడానికి దానికి ఏం అర్హతలు ఉండాలో ప్రపంచవ్యాప్తంగా ప్రమాణాలు స్థిరపడి ఉన్నాయి. అలాగే వీటితో సంబంధం లేని కాలక్షేప సాహిత్యం ఎప్పుడూ చలామణీలో ఉంది. పాశ్చాత్య దేశాలలో ఈ కాలక్షేపాన్ని రాసి కోట్లు గడించినవారు ఉన్నట్టే... తెలుగులోనూ 'కమర్షియల్' నవలలు రాసి, నాటకీయ కల్పనలకు, కొద్దిపాటి తెలివి జోడించి, పామర పాఠకులే లక్ష్యంగా లక్షలు గడించి మేడలు కట్టుకుని స్థిరపడినవారు ఉన్నారు. అన్నిచోట్లా ఉన్నట్టే ఈ 'కమర్షియల్' రచయితలు, 'సీరియస్' రచయితలు ఒక వేదికపై కనిపించడం దుర్లభం. గత కాలపు 'కమర్షియల్' రచయితలకు తామేమి రాశారో, ఆ రచనల అంతస్థు ఏమిటో తెలుసు. అయితే ఇప్పటి ఈ యువ రచయితలు ఏమి రాస్తున్నట్టు? అవి కాలక్షేప రచనల కోవకు వస్తున్నాయా లేదా సాహితీ ప్రమాణాలకు నిలబడగలవా? కొన్ని రచనలు చేసి, సినిమా రంగాన్ని ఆకర్షించి ఆ రంగంలో స్థిరపడాలనుకునే రచయితలు వీరిలో ఉన్నారు. వారి దారి స్పష్టం. కేవలం అమ్మకాల ఆధారంగా డబ్బు సంపాదించాలనుకునేవారు ఉన్నారు. వారి దారీ స్పష్టం. అలా కాకుండా 'మంచి రచనలు' చేసి, సమకాలీన జీవనాలను ప్రతిబింబించి, సీరియస్ సాహిత్యకారులుగా ప్రయాణం సాగించాలనుకునేవారు

# సంపాదకీయం

## అముద్రిత కావ్యంలో 'కాకాసుర వృత్తాంతం'

ఆవంచ రామనార్యుని కుమారుడైన భావన కవి రచించిన కావ్యం 'రఘు రామ విజయము'. ఈ కావ్యానికి ఉపోద్ఘాతంగా ఉన్న పద్యాల వలన దీని నేపథ్యం తెలుస్తుంది. ఏదైనా ఒక ప్రబంధం రచించాలన్న ఆలోచనలో ఉన్న ఈ కవి ఒకనాడు గోస్తనీ నదికి వెళ్ళాడట. నదిలో స్నానం చేసి, ఆ నదీతీరంలో కూర్చుని ఇష్టదైవమైన శ్రీమల్లిపూడి రాజగోపాల దేవుడిని మనసులో స్మరించి కనులు మూసుకున్నాడు. ఆ దేవుడు మనోవీధిలో ప్రత్యక్షమై స్కంద పురాణంలో భాగంగా ఉన్న రామాయణ కథలన్నిటినీ సంగ్రహించి ఒక కావ్యంగా రాసి తనకు అంకితం ఇవ్వమని కోరాడు. అలా ఆ రాజగోపాల దేవుడి కోరిక మేరకు భావన ఈ 'రఘురామ విజయము' రచించాడు. ఈనాటికీ అముద్రితంగా మిగిలి ఉన్న ఈ కావ్యం రాత ప్రతి 'మద్రాసు ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారం'లో అందుబాటులో ఉంది. మంకాల దొరసామయ్య పంతులు రాసిన ఈ రాతప్రతిలో 324 పుటలు ఉన్నాయి. వేరే ఒక ఒరిజినల్ ప్రతికి ఇది నకలు ప్రతి. ఎనిమిది ఆశ్వాసాలలో కావ్యం సంపూర్ణంగా ఉంది. మొదటి ఆశ్వాసం చదివిన మీదట, ఇది ముద్రణకు పనికిరానిదిగా వదిలేయాల్సిన కావ్యంగా నాకు కనపడలేదు. కవిత్వం అంత ప్రౌఢంగానూ, మరీ సరళంగానూ కాక మధ్యస్థంగా ఉంది. ఈ కావ్యంలోని ద్వితీయాశ్వాసంలో కాకాసుర వృత్తాంతం ఉంది. ఈ 'కాకాసుర వృత్తాంతం' వాల్మీకి రామాయణంలో 'సుందరకాండ'లో సీతమ్మ పాత సంగతులను జ్ఞాపకం చేసుకుంటూ, హనుమంతుడికి చెప్పిన కథగా ఉంది. ఈ 'రఘురామ విజయము'లో భావన కవి దీనిని ముందుకు తెచ్చి కాలక్రమానుసారంగా అయోధ్యకాండలో చెప్పాడు. అయ్యలరాజు రామ భద్రుడు రచించిన 'రామాభ్యుదయం' కావ్యంలో మాత్రమే 'కాకాసుర వృత్తాంతా'న్ని 'సుందరకాండ'లో సీతమ్మ జ్ఞాపకంలా కాకుండా అది జరిగిన కాలంలో జరుగుతున్నట్లుగా చెప్పారు. ఇతర తెలుగు కావ్యాలు అన్నిటిలోనూ ఇది సీతమ్మ జ్ఞాపకమే. అయితే 'రామాభ్యుదయం'లో రామభద్రకవి 'అయోధ్యకాండ'లో కేవలం ఆరు పద్యాలలో సంక్షిప్తంగా ఈ వృత్తాంతాన్ని ముగించాడు. 'రామాభ్యుదయం'లో పద్యాలనూ, ఈ భావన కవి 'రఘురామ విజయము'లోని పద్యాలనూ పక్కపక్కనే పెట్టుకుని చదివితే, భావన కవి ఈ వృత్తాంతాన్ని వర్ణించి నిర్వహించిన తీరు ఎంతో మెరుగ్గా కనపడుతుంది. 23 పద్యాలు, 3 వచనాలలో భావన కవి రసరమ్యంగా ఈ 'కాకాసుర వృత్తాంతం' ఘట్టాన్ని రచించాడు. అముద్రిత కావ్యం కావడం వలన ఇప్పటి వరకు తెలుగు పండితులు/ పాఠకుల దృష్టిలో పడని ఈ ఘట్టంలోని కొన్ని పద్యాలను, కథాసూత్రానికి భంగం కలగకుండా ఉండడాని కోసం అవసరమైన చిరు వ్యాఖ్యలతో, ఇక్కడ పొందుపరుస్తున్నాను.

# ఉజ్జ్వల భవితకు గ్రీన్ స్కిల్స్



ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వేగంగా మారుతోంది. వాతావరణ మార్పులు, కర్బన ఉద్గారాల నియంత్రణ, పర్యావరణ బాధ్యత వంటి అంశాలు ప్రభుత్వ విధానాలు, కార్పొరేట్ వ్యూహాలు, పెట్టుబడుల నిర్ణయాలను కూడా ప్రభావితం చేస్తున్నాయి. భారత్ సహా ప్రపంచమంతా హరిత ఆర్థిక వ్యవస్థ (గ్రీన్ ఎకానమీ) వైపు అడుగులు వేస్తోంది. ఈ మార్పు భారత యువతకు ఉపాధిని పెంచుతుందా, అవకాశాలను తగ్గిస్తుందా అన్నది ఇప్పుడు కీలక ప్రశ్న. ప్రపంచవ్యాప్తంగా హరిత పరిశ్రమలకు సంబంధించిన ఉద్యోగాలకు డిమాండు ఎంతో వేగంగా పెరుగుతోందని 'లింక్డిన్' ఇటీవల విడుదల చేసిన 'గ్రీన్ స్కిల్స్ రిపోర్ట్' స్పష్టీకరిస్తోంది. అదే సమయంలో మనదేశంలో గిరాకీకి తగిన స్థాయిలో వృత్తి నిపుణులు లేరన్న విషయాన్ని అది గుర్తుచేస్తోంది. ప్రపంచమంతా హరిత సాంకేతిక మార్పుల దిశగా అడుగులు వేస్తున్న సందర్భంలో, నైపుణ్యాల కొరత మూలంగా కొత్త అవకాశాల్ని అందిపుచ్చుకోవడంలో భారతీయ యువత వెనకంజ వేసే ప్రమాదం ఉంది.

### బహుళ రంగాల్లో ఉద్యోగాలు

గ్రీన్ ఉద్యోగాలు అంటే ఇప్పటికీ చాలామందికి సౌర ప్యానెల్ ఇంజినీర్లు, విండ్ టర్బైన్ టెక్నీషియన్లే గుర్తుకొస్తారు. గ్రీన్ ఉద్యోగాలు ఇప్పుడు బహుళ రంగాలకు విస్తరించాయి. ఈఎస్‌జీ అనలిస్టులు, సస్టెయినబిలిటీ కన్సల్టెంట్లు, క్లైమేట్ రిస్క్ మేనేజర్లు, కార్బన్ అకౌంటింగ్ నిపుణులు, గ్రీన్ ఫైనాన్స్ వృత్తినిపుణులు, సప్లై చైన్ సస్టెయినబిలిటీ మేనేజర్లు వంటి కొలువులు వేగంగా పెరుగుతున్నాయి. ఈ ఉద్యోగాలకు కేవలం పర్యావరణంపై అవగాహన సరిపోదు. ఫైనాన్స్, చట్టం, పాలసీ, డేటా అనలిటిక్స్ వంటి రంగాలపై సమగ్ర అవగాహన అవసరం. ఇక్కడే భారతదేశ విద్యా వ్యవస్థలోని లోపం బయట పడుతోంది. 'లింక్డిన్' నివేదిక ప్రకారం, విశ్వవిద్యాలయాల నుంచి బయటకు వస్తున్న విద్యార్థులు ఈ నైపుణ్యాలతో సిద్ధంగా ఉండటం లేదు. చాలా భారతీయ కళాశాలలు ఇప్పటికీ సస్టెయినబిలిటీని ఒక ఐచ్ఛిక అంశంగానే చూస్తున్నాయి. ఇదంతా గ్రీన్ ఎకానమీ అవసరాలకు సరిపోదు. అలాగని మనదేశంలో పరిస్థితి పూర్తిగా నిరాశాజనకంగానే ఉందని చెప్పలేం. కొన్ని విద్యా సంస్థలు ఇప్పటికే మార్పును గుర్తించి ముందడుగు వేశాయి. దిల్లీలోని 'టెరి' స్కూల్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ సంస్థ సస్టెయినబిలిటీ మేనేజ్‌మెంట్, క్లైమేట్ సైన్స్, పాలసీల్లో ఎంబీఏ కోర్సును అందిస్తూ గ్రీన్ స్కిల్స్ విద్యలో భారత్‌కు మార్గదర్శకంగా నిలుస్తోంది. మద్రాస్, దిల్లీ ఐఐటీలు, ఐఐఎస్‌సీ బెంగళూరు వంటి సంస్థలు రెన్యూవబుల్ ఎనర్జీ, క్లైమేట్ సైన్స్, సస్టెయినబుల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై శిక్షణ, పరిశోధన అందిస్తున్నాయి. బిజినెస్ విద్యలో కూడా మార్పు కనిపిస్తోంది. ఐఐఎం అహ్మదాబాద్, బెంగళూరు, డీవోఎంఎస్-నల్సార్, ఎక్స్‌ఎల్ఆర్ఐ వంటి ప్రముఖ బిజినెస్ స్కూల్స్ ఈఎస్‌జీ (ఎన్విరాన్‌మెంటల్, సోషల్ అండ్ గవర్నెన్స్), రెస్పాన్సిబుల్ బిజినెస్, సస్టెయినబుల్ ఫైనాన్స్ వంటి ఎలెక్టివ్ కోర్సులను ప్రవేశపెట్టాయి. టిస్, అశోకా యూనివర్సిటీ, ఒ.పి.జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీలు సస్టెయినబిలిటీ, పర్యావరణ పాలసీ, క్లైమేట్ గవర్నెన్స్‌పై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. అయితే ఇలాంటివన్నీ కొద్దిమంది విద్యార్థులకే అందుబాటులో ఉండటం మరో సమస్య. గ్రీన్ స్కిల్స్ విషయంలో ఇతర దేశాలు ఎంతో ముందున్నాయి. హార్వర్డ్ బిజినెస్ స్కూల్‌లో బిజినెస్ ఎన్విరాన్‌మెంట్ ప్రధాన అధ్యయనంగా ఉంది. ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జి వర్సిటీలు సస్టెయినబిలిటీ విద్యకు ప్రపంచ కేంద్రాలుగా గుర్తింపు పొందాయి. ఇన్‌సీడ్, యేల్ వంటి సంస్థలు ఎంబీఏలో సస్టెయినబిలిటీ, క్లైమేట్ ఫైనాన్స్, ఎనర్జీ ట్రాన్సిషన్ వంటి ప్రత్యేక కోర్సులను అందిస్తున్నాయి. ఈ సంస్థల్లో సస్టెయినబిలిటీ కీలకం. సంప్రదాయ పరిశ్రమల్లో కూడా గ్రీన్ స్కిల్స్ నిపుణుల అవసరం పెరుగుతోంది. తయారీ, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసులు, ఐటీ, కన్సల్టింగ్, స్థిరాస్తి వంటి రంగాల కంపెనీలు సస్టెయినబిలిటీ సంబంధిత నైపుణ్యాలను ఆశిస్తున్నాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు గ్రీన్ ఫైనాన్స్, క్లైమేట్ రిస్క్ అసెస్‌మెంట్, ఈఎస్‌జీ రిపోర్టింగ్ నైపుణ్యాలు ఉన్న ఉద్యోగులను కోరుకుంటున్నాయి. ఐటీ, టెక్నాలజీ కంపెనీలు ఎనర్జీ ఎఫిషియెన్సీ, కార్బన్ ఫుట్‌ప్రింట్ మానిటరింగ్, సస్టెయినబుల్ డేటా సెంటర్లపై పనిచేసే నిపుణులను నియమించుకుంటున్నాయి. ఇలాంటి గ్రీన్ నైపుణ్యాలు ఉన్న ఉద్యోగులకు కెరీర్ అవకాశాలు విస్తృతమవుతున్నాయి. వేతనాలు కూడా ఇతర సాధారణ నైపుణ్యాల కంటే మెరుగ్గా లభిస్తున్నాయి.

### యువతకు సంకేతం

గ్రీన్ స్కిల్స్ భవిష్యత్ ఉద్యోగ మార్కెట్‌కు కేంద్రబిందువుగా మారనున్నాయి. ఈ పరిణామాలు భారత యువతకు స్పష్టమైన సంకేతాన్నిస్తున్నాయి. ప్రపంచస్థాయి ఉద్యోగ మార్కెట్ హరిత నైతపుణ్యాలకే ప్రాధాన్యం ఇస్తోంది. ఈ అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే విద్యా వ్యవస్థ, పరిశ్రమలు, ప్రభుత్వాలు సమష్టిగా కృషి చేయాలి. గ్రీన్ స్కిల్స్‌ను ప్రధాన విద్యలో భాగంగా చేయాలి. ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, లా, ఎకనామిక్స్ వంటి కోర్సులేవైనా- సస్టెయినబిలిటీ, క్లైమేట్ లిటరసీ తప్పనిసరి కావాలి. పరిశ్రమలు, విద్యాసంస్థల మధ్య బలమైన అనుసంధానం అవసరం. ఉద్యోగ మార్కెట్‌లో వస్తున్న మార్పులకు తగినట్లుగా సిలబస్ కూడా వేగంగా మారుతుండాలి. ప్రభుత్వ నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు గ్రీన్ రంగాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి. యువత మారుతున్న మార్కెట్‌ను అర్థం చేసుకుని గ్రీన్ స్కిల్స్ నేర్చుకోవాలి. లింక్డిన్ నివేదికను మన దేశానికి ముందస్తు హెచ్చరికగా భావించాలి. భారత్ ఈ మార్పులకు నాయకత్వం వహిస్తుందా, నైపుణ్య లేమితో వెనకబడుతుందా... అనేది కాలమే నిర్ణయిస్తుంది.

# కారడవులను కాపుగాసే ఏఐ!




దేశంలో ఎనిమిది కోట్లకుపైగా హెక్టార్లలో అడవులు విస్తరించాయి. జీవ వైవిధ్యానికి నిలయాలైన అరణ్యాలు... కర్బన నిల్వలు, వాతావరణ నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తాయి. విస్తీర్ణం, సాంద్రత తగ్గుదల, వనరుల దుర్వినియోగం, అగ్నిప్రమాదాలు, వాతావరణ మార్పులు వంటి తీవ్ర సవాళ్లను అడవులు ఎదుర్కొంటున్నాయి. సంప్రదాయ అటవీ నిర్వహణ పద్ధతులతో వీటిని అధిగమించడం కష్టమవుతోంది. ఈ నేపథ్యంలో అటవీ సంరక్షణ, సమర్థ నిర్వహణలో కృత్రిమ మేధ(ఏఐ) ఆశాకిరణంగా కనిపిస్తోంది. ప్రస్తుతం అన్ని రంగాల్లో ఏఐ వినియోగం విస్తృతమవుతోంది. అటవీశాఖ పనితీరును మెరుగు పరచడంలోనూ ఇది బహుళ ప్రయోజనకారిగా పనిచేసే అవకాశం ఉంది. అటవీశాఖ దగ్గర దశాబ్దాల సమాచారం ఉంది. ఏఐతో దీన్ని విశ్లేషించడం ద్వారా వన్యప్రాణులు తరచూ సంచరించే ప్రదేశాలను ముందుగానే గుర్తించవచ్చు. టేకు, ఎర్రచందనం వంటి కలపనిచ్చే వృక్ష జాతులు విస్తరించిన ప్రాంతాల్లో ఏఐతో గట్టి నిఘా పెట్టడం, చెట్లు నరికే వ్యక్తులనూ సమూహాలను గుర్తించడం, మనుషులకు వన్యప్రాణులకు మధ్య జరిగే సంఘర్షణ ప్రదేశాలను గమనించడం, వాటిని నివారించడానికి తగిన చర్యలను తీసుకోవడం సాధ్యమవుతుంది. విస్తారమైన డేటాను విశ్లేషించడం, అంచనా నివేదికలను రూపొందించడం వంటి సామర్థ్యాలు కలిగిన ఏఐ- అడవుల నిర్వహణ, సంరక్షణలో ఆధునిక సాంకేతికత సాయాన్ని పొందే అవకాశాన్ని కల్పిస్తోంది. అటవీ పర్యవేక్షణ, జీవ వైవిధ్య సంరక్షణ, వనరుల అక్రమ వినియోగాన్ని అరికట్టడం, వాతావరణ మార్పులను ముందుగానే గుర్తించడం, వాటిని ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించడం తదితర అంశాల్లోనూ ఏఐ వాడకం వేగంగా విస్తరిస్తోంది.

### తక్షణ హెచ్చరికలకు...

అనేక ప్రాంతాల్లో విస్తరించిన అరణ్యాల్లో ఎక్కడో కొన్ని ప్రదేశాల్లో అటవీ ప్రాంతాల ఆక్రమణ, వనరుల దోపిడీ వంటివి జరుగుతూనే ఉంటాయి. అటువంటి ప్రదేశాలను కాలినడకన గస్తీ తిరిగే సిబ్బంది గుర్తించడంలో ఆలస్యం జరగవచ్చు. డ్రోన్లు, ఏఐ ఆధారిత పరికరాల ద్వారా వాటిని గుర్తించి, తక్షణమే సిబ్బంది అక్కడికి చేరుకుని నష్టాన్ని అరికట్టవచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో భూఆధారిత సమాచార వ్యవస్థ (జీఐఎస్) ఉపగ్రహ చిత్రాలను ఉపయోగిస్తూ అటవీ ప్రాంతాల్లో సంభవించే మార్పులను తరచూ అధ్యయనం చేస్తూ, వాటికిగల కారణాలను విశ్లేషించి, అటవీ నిర్వహణ తీరును మెరుగుపరిచే కృషి జరుగుతోంది. నాగార్జున సాగర్, అమ్రాబాద్, కవ్వాల్ వంటి పులుల సంరక్షణ కేంద్రాల్లో పులుల కదలికలు, పర్యవేక్షణకు ఎం-స్ట్రైప్స్ వ్యవస్థను ఉపయోగిస్తున్నారు. అగ్నిప్రమాదాలకు సంబంధించిన చారిత్రక డేటా, వాతావరణ పరిస్థితుల ఆధారంగా ప్రమాదం సంభవించడానికి అవకాశం ఉండే ప్రాంతాలను ముందుగానే గుర్తించవచ్చు. ఈ క్రమంలో ఏఐ ఆధారిత పరికరాలు తక్షణ హెచ్చరికలను అందిస్తూ అగ్నిమాపక సిబ్బందికి సహాయ పడుతున్నాయి. దీనివల్ల విపత్తువేళ స్పందన సమయం 20-40శాతం తగ్గినట్లు వెల్లడైంది. శబ్ద పర్యవేక్షణ ద్వారా పక్షుల కిలకిలలు, పులుల గర్జనలు వంటి వాటిని ఏఐ సాంకేతికత విశ్లేషిస్తోంది. వివిధ జీవజాతులను గుర్తిస్తోంది. కెమెరా ట్రాప్స్ ద్వారా సేకరించిన లక్షల సంఖ్యలోని చిత్రాలను ఏఐ వర్గీకరిస్తూ మానవ శ్రమను తగ్గిస్తోంది. అస్సాం, కేరళలో ఏనుగుల విషయంలో వినియోగించిన ఏఐ ఆధారిత సాంకేతిక ఉపకరణాలు మానవ-జంతు ఘర్షణలను తగ్గించాయి.

### వేటగాళ్లపై నిఘాకు...

అటవీ పరిరక్షణ, నిర్వహణలో ఏఐ సాంకేతికతను వాడే విషయంలో కొన్ని సవాళ్లు ఎదురవుతున్నాయి. స్థానిక జాతులు, నేల నాణ్యత, వన్యప్రాణుల కదలికలపై డేటా లభ్యత తక్కువగా ఉంటోంది. మౌలిక వసతుల లోపం, ఇంటర్నెట్, విద్యుత్ సౌకర్యం లేని ప్రాంతాల్లో ఏఐ ఉపకరణాలను వినియోగించడం కష్టమవుతుంది. ఏఐ పరికరాలు ఖరీదైనవి, పైగా సిబ్బంది శిక్షణకు అధిక వ్యయం అవుతుంది. ఇలాంటి సమస్యలను అధిగమించాల్సిన అవసరం ఉంది. ఏఐ ద్వారా నేల ఆరోగ్యం, కార్బన్ స్థాయులు, వేటగాళ్ల కార్యకలాపాలను పర్యవేక్షించే స్మార్ట్ సెన్సర్లను అభివృద్ధి చేసుకోవాలి. జాతీయ హరిత మిషన్ కింద ఏఐ వినియోగానికి విధానపరమైన ప్రోత్సాహం అందించాలి. జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో భాగస్వామ్యం, గ్రామస్థులు, విద్యార్థులు మొబైల్ యాప్‌ల ద్వారా అక్రమ కార్యకలాపాలను ప్రభుత్వానికి నివేదించడం వంటి పనులు చేపట్టవచ్చు. అటవీ సంరక్షణలో సమర్థ పర్యవేక్షణ, తక్షణ చర్యలు మొదలు అంచనా, విశ్లేషణల దాకా ఏఐ కీలకపాత్ర పోషిస్తుంది. రాబోయే కాలంలో సవాళ్లను మరింత సమర్థంగా అధిగమిస్తూ అందరి సహకారంతో ముందుకు సాగితే- ఏఐ ఆధారిత అటవీ నిర్వహణలో భారత్ ప్రపంచానికే మార్గదర్శకంగా నిలుస్తుంది. ఈ క్రమంలో క్షేత్రస్థాయిలో అటవీ విభాగాలను ఆధునికీకరించడం, కొత్త సాంకేతికతను, పరికరాలను, మెలకువలను సమకూర్చడం అవసరం.

# సడుగులిరిగిన సర్కారీ వైద్యం




రాష్ట్ర రాజధాని నడిబొడ్డున ఉన్న బాగ్‌లింగంపల్లి మైనారిటీ గురుకుల పాఠశాలలో ఇటీవల ఫుడ్ పాయిజన్ అయి 66 మంది చిన్నారులు దవాఖాన పాలయ్యారు. కింగ్ కోఠి జిల్లా దవాఖానలో చేరిన ఆ చిన్నారులు కడుపునొప్పితో బాధపడుతుంటే ఇరవై నాలుగు గంటలైనా కనీసం వైద్య పరీక్షలు చేయలేదు. ఇంత నిర్లక్ష్యమేమిటని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించగా అధికారులు నీళ్లు నమిలారు. మార్పుమార్పు అంటూ ఏరికోరి తెచ్చుకున్న కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ వ్యవస్థలు నిద్రావస్థలోకి చేరాయనడానికి కింగ్ కోఠి దవావఖాన ఉదంతమే ఓ ఉదాహరణ. పేదవాడికి నాణ్యమైన వైద్యమందించడంలో ప్రభుత్వ దవాఖానలు పూర్తిస్థాయిలో విఫలమయ్యాయి. సర్కార్ వైద్యం దూరమవుతుండటంతో సొంత పైసలు పెట్టుకొని కార్పొరేట్ దవాఖానల మెట్లు ఎక్కుతున్న తెలంగాణం నేడు మన కండ్లముందు కనిపిస్తున్నది. నాడు కేసీఆర్ సర్కార్ వైద్యరంగానికి పెద్దపీట వేసి పేదవాడి చెంతకు ఉచిత వైద్యాన్ని తీసుకొచ్చింది. బస్తీ దవాఖానలు మొదలుకొని వైద్య కళాశాలల ఏర్పాటు వరకు నాణ్యమైన వైద్యం కోసం కేసీఆర్ సర్కార్ ఎంతగానో కృషిచేసింది. ఉచితంగానే 134 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి పేదవాడి ప్రాణాన్ని నిలిపిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది. కానీ, నేడు చిన్న రోగాలకు కూడా మందులు దొరక్క ప్రైవేట్ చుట్టూ తిరగాల్సిన దుస్థితి పట్టడం బాధాకరం. స్కానింగ్ మిషన్లుంటే సిబ్బంది ఉండరు.. సిబ్బంది ఉంటే యంత్రాలు పనిచేయవు. చేసేదేమీ లేక పేదలు అప్పులు తెచ్చి ప్రైవేట్ డయగ్నోస్టిక్ సెంటర్ల బాట పడుతుండ్రు. నాటి సర్కార్ దవాఖానల్లో ప్రసవాలు పెంచేందుకు బీఆర్ఎస్ సర్కార్ కృషి చేసింది. అందులో భాగంగా కేసీఆర్ కిట్ పథకాన్ని తీసుకొచ్చి గర్భిణులకు బాసటగా నిలిచింది. పైసా ఖర్చులేకుండా కాన్పు చేసి క్షేమంగా తల్లీబిడ్డలను ఇంటికి చేర్చే బాధ్యతను తీసుకున్నది. ఆ చొరవతో పెరిగిన కాన్పుల రేట్ నేడు కాంగ్రెస్ పాలనలో అమాంతం పడిపోయింది. కేసీఆర్ కిట్‌ను నిలిపివేయడమే అందుకు కారణం. ఇదేనా ప్రజాపాలన అంటే? నేటికీ పేదల పెద్దాసుపత్రులుగా పేరుగాంచిన గాంధీ, ఉస్మానియా దవాఖానల్లో ఔషధాలు, సిబ్బంది కొరత తీవ్రంగా వెంటాడుతున్నది. ఖాళీ పోస్టులను భర్తీ చేయాల్సిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. గత ప్రభుత్వంలో వైద్యశాఖపై రోజుల తరబడి సమీక్షలు నిర్వహించేవారు. నేడు వాటిని పట్టించుకున్న పాపాన పోలేదు. ఇదే కింగ్ కోఠి జిల్లా దవాఖానలో సిబ్బంది లేరని ల్యాబ్‌కు తాళం వేసుకోవడం దారుణం. గాడితప్పిన వైద్యాన్ని తీర్చిదిద్దిన కేసీఆర్‌కు జనాలు జేజేలు పలుకుతున్న తరుణంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. పేదల ఆరోగ్యంపై విషం చిమ్ముతున్నది. ఇదేనా రేవంత్ చెప్తున్న రైజింగ్ తెలంగాణ? వైద్యరంగం పూర్తిగా ఫాలింగ్ దానికి కారకులెవరు? పాలకుల నిర్లక్ష్యానికి ప్రజలను బలిచేయడం ఎంత వరకు సబబు? ఈ వ్యవస్థను సరిదిద్దకుంటే సామాన్యుల ప్రాణాలు ప్రమాదంలో పడతాయి. ఈ విపత్కర సమయంలో అందరం ఒక్కటై గళమెత్తాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఏఎన్ఎం, ఆర్ఎంపి వైద్యుడిపై చర్యలు తీసుకోవాలి...





పెద్దపల్లి,**ఆకాంక్ష డిసెంబర్ 29:** పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని చందపల్లి గ్రామానికి చెందిన నీలారపు సతీష్‌కు జరిగిన వైద్య నిర్లక్ష్యంపై బాధిత కుటుంబం జిల్లా అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసింది. ప్రభుత్వ ఏఎన్ఎం, ప్రైవేట్ ఆర్ఎంపి వైద్యుడి చర్యల వల్లే తన భర్తకు తీవ్ర అనారోగ్యం వచ్చిందని బాధితురాలు నీలారపు రజిత ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 7వ తేదీన ఇంట్లో విద్యుత్ షాక్‌కు గురైన నీలారపు సతీష్‌కు సహాయం కోసం స్థానిక ఆర్ఎంపి వైద్యుడిని సంప్రదించగా ఆయన తన భార్య అయిన ఏఎన్ఎం శిరీషతో కలిసి బాధితుడి ఇంటికి వచ్చారని రజిత తెలిపారు. అక్కడే ఏఎన్ఎం శిరీష ఇంజక్షన్ ఇవ్వడంతో వెంటనే సతీష్ అపస్మారక స్థితికి వెళ్లిపోయాడని పేర్కొన్నారు. పరిస్థితి విష మించడంతో ఆర్ఎంపి వైద్యుడు తమకు కరీంనగర్‌లో ప్రైవేట్ ఆసుపత్రి ఉందని చెబుతూ అక్కడికి తరలించారని వివరించారు. కరీంనగర్‌లోని ఆ ప్రైవేట్ ఆసుపత్రిలో మూడు రోజులపాటు చికిత్స చేసిన అనంతరం ఇంటికి పంపించారని, అయితే ఇంటికి వచ్చిన తరువాత సతీష్‌కు చేతులు, కాళ్లు పని చేయక పక్షవాత లక్షణాలు కనిపించాయని రజిత తెలిపారు. చికిత్స పేరుతో ఆసుపత్రి యాజమాన్యం రూ.1 లక్ష 40 వేల వరకు బిల్లులు వసూలు చేసి కూడా ఎలాంటి ఫలితం ఇవ్వలేదని ఆమె వాపోయారు. ఈ ఘటనపై ఆర్ఎంపి వైద్యుడు సతీష్‌ను నిలదీయగా, తనపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి బెదిరింపులకు గురి చేశారని బాధిత కుటుంబం ఆరోపించింది. తన భర్తకు ఇంజక్షన్ వేసి ప్రాణాపాయ స్థితికి నెట్టిన ఏఎన్ఎం శిరీష, ఆర్ఎంపి వైద్యుడు సతీష్‌లపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్‌లకు ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు అందించారు. ప్రభుత్వ సేవలో ఉన్న ఏఎన్ఎం ఇంట్లోనే ఇంజక్షన్ వేయడం చట్టవిరుద్ధమని, ఇలాంటి వైద్య నిర్లక్ష్య ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఐటియు యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం జ్యోతి డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు తక్షణమే జోక్యం చేసుకోవాలని ఆమె కోరారు.

## రోడ్ల పై తిరిగే కేజీ వీల్స్ ట్రాక్టర్ల వాడకం నిషేదం....

**కేజీ వీల్స్ వాహనం వినియోగిస్తే మొదటిసారి 5 వేలు, 2వ సారి 10 వేల రూపాయల జరిమానా...**

**కేజీ వీల్స్ వాడకం నిషేధం పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్....**



పెద్దపల్లి,**ఆకాంక్ష డిసెంబర్ 29:** రోడ్ల పై తిరిగే ట్రాక్టర్లు కేజీ వీల్స్ వాడకం నిషేదించామని, ఎవరు కూడా కేజీ వీల్స్ తో ట్రాక్టర్ల ను రోడ్లపై నడపరాదని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేజీ వీల్స్ ట్రాక్టర్లతో రోడ్డు పై నడపడం వల్ల రోడ్లు శాశ్వతంగా పాడవుతున్నాయని, గుంతలు అధికంగా ఏర్పడటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. రోడ్ల పై కేజీ వీల్స్ వాడకాన్ని పూర్తి స్థాయిలో నిషేధించామని కలెక్టర్ తెలిపారు. రోడ్ల పై కేజీ వీల్స్ ట్రాక్టర్ తో ప్రయాణిస్తూ దొరికితే మొదటి సారి 5000 రూపాయలు, రెండవ సారి 10000 రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని, మూడవసారి దొరికితే సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి వాహనం సీజ్ చేయడం జరుగుతుందని, దీనిపై రెవెన్యూ, పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉంటూ రోడ్ల పైకి వచ్చిన కేజీ వీల్స్ ను వెంటనే జరిమానా విధిస్తూ, సంబంధిత చట్టం కింద కేసులు నమోదు చేయాలని, కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి...

### ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన అదనపు కలెక్టర్...



పెద్దపల్లి,**ఆకాంక్ష డిసెంబర్ 29:** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పెద్దపల్లి పట్టణం 25వ వార్డు ఉదయ నగర్ కు చెందిన ఎన్. జ్యోతి తనకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన ఎన్. కాంతమ్మ రాజయ్య దంపతులు తమ పెద్ద కుమారుడు, కొడలు 20 సంవత్సరాల నుంచి బాగోగులు చూడడం లేదని, పోలీస్ స్టేషన్ నందు తప్పుడు కేసులు పెడుతున్నారని, తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. పాలకుర్తి మండలం రామారావు పల్లె గ్రామానికి చెందిన మల్లమ్మ ప్రభుత్వం తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని, పునాది వరకు ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్నామని, 3 నెలలు గడిచిన బిల్లులు మంజూరు కావడం లేదని, తమ బిల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హౌసింగ్ అధికారకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 10 లోపు స్వయం ఉపాధి కొరకు ట్రాన్స్ జెండర్లు దరఖాస్తు చేసుకోవాలి...

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...

పెద్దపల్లి,**ఆకాంక్ష డిసెంబర్ 29:** జనవరి 10 లోపు స్వయం ఉపాధి కొరకు ట్రాన్స్ జెండర్లు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో నివసిస్తున్న ట్రాన్స్ జెండర్ లకు స్వయం ఉపాధి, పునరావాసం కొరకు రాష్ట్ర ప్రభుత్వం చే వికలాంగులు వయోవృద్ధులు ట్రాన్స్ జెండర్ సంక్షేమ శాఖ ద్వారా మన జిల్లాకు 2 యూనిట్ల ద్వారా లక్ష యాభై వేల రూపాయలు మంజూరు కావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. గుర్తింపు కార్డు ఉన్న 18 నుంచి 55 సంవత్సరాల వయసు గల ట్రాన్స్ జెండర్ లు స్వయం ఉపాధి యూనిట్ల కొరకు జనవరి 10 లోపు ఐడిఓసి రూమ్ నెంబర్ 114 లో గల జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో దరఖాస్తుల సమర్పించాలని, ఇతర వివరాలకు 994949461, 9440852495 నెంబర్ నందు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## తపాస్‌పల్లి పాఠశాలపై ఎంఈఓ అకస్మిక తనిఖీ...



కొమురవెల్లి,**ఆకాంక్ష డిసెంబర్ 29:** కొమురవెల్లి మండలంలోని తపాస్‌పల్లి గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలను మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) కోనేటి రవి అకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా తరగతులను పరిశీలించిన ఆయన విద్యార్థులకు పాఠ్యాంశాలపై ప్రశ్నలు వేసి వారి అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులు ఇచ్చిన సమాధానాలతో సంతృప్తి చెందిన ఎంఈఓ, బోధనా విధానాలపై ప్రశంసలు వ్యక్తం చేశారు. పాఠశాలలోని మౌలిక వసతులు, తరగతి గదులు, బ్లాక్‌బోర్డులు, త్రాగునీరు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. విద్యార్థుల ప్రదర్శన మెరుగ్గా ఉందని పేర్కొంటూ, పట్టుదలతో చదివితేనే భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధించగలరని విద్యార్థులకు హితవు పలికారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై మరింత దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అందరి పంతం టీబీ అంతం...

### సమిష్టి కృషితోనే వ్యాధి నిర్మూలన సాధ్యం...



నాగర్‌కర్నూల్,**ఆకాంక్ష డిసెంబర్ 29:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సీబీ నెట్ ల్యాబ్ వద్ద సోమవారం భవిష్య భారత్ స్వఛ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో టీబీ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీబీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రఫీక్ పాల్గొని మాట్లాడారు. ప్రాణాంతకమైన టీబీ మహమ్మారిని అంతం చేయాలంటే ప్రతి ఒక్కరూ పంతంతో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. టీబీ వ్యాధిగ్రస్తులు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకొని నిర్దేశిత మందులు పూర్తి కాలం వాడాలని సూచించారు. మందులు సక్రమంగా వాడని పక్షంలో రోగి ఆరోగ్యం మరింత క్షీణించడమే కాకుండా మరో 15 మందికి వ్యాధి వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజల్లో సరైన అవగాహన ఉంటే టీబీ ఎలా వస్తుంది, దానికి గల కారణాలు ఏమిటి అన్న విషయాలు తెలుసుకొని ముందస్తు జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. టీబీ నిర్మూలన ఏ ఒక్కరి వల్ల సాధ్యం కాదని, సమాజంలోని మేధావులు, విద్యావేత్తలు, రాజకీయ నాయకులు, విద్యార్థులు, యువజన సంఘాలు, స్వఛ్ఛంద సంస్థలు సహా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆయన సూచించారు. అందరి చైతన్యంతోనే దేశం నుంచి టీబీ వ్యాధిని తరిమికొట్టవచ్చని పేర్కొన్నారు. ఎస్బీఐ వారి ఆర్థిక సహకారంతో భవిష్య భారత్ స్వఛ్ఛంద సంస్థ ప్రతి నెలా టీబీ రోగులకు బలవర్ధకమైన ఆహారాన్ని అందించడం ప్రశంసనీయమని డాక్టర్ రఫీక్ తెలిపారు. వైద్యులు ఇచ్చే సలహాలు, సూచనలను కచ్చితంగా పాటించి వ్యాధి నుంచి పూర్తిగా విముక్తి పొందాలని ఆయన రోగులను కోరారు. ఈ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా టీబీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రఫీక్‌తో పాటు భవిష్య భారత్ మేనేజర్ గోపి, టీబీ సూపర్వైజర్లు సుంకోజు శ్రీనివాసులు, ఆరిఫ్ ఖాన్, అసిస్టెంట్ మేనేజర్ గంగాధర్, టీబీహెచ్వి తౌకిర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రిలో బ్రెయిన్ స్ట్రోక్ మహిళకు ప్రాణరక్షణ...



నాగర్ కర్నూల్,**ఆకాంక్ష డిసెంబర్ 29:** నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు సకాలంలో స్పందించి బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతున్న మహిళ ప్రాణాలను కాపాడారు. తెలకపల్లి మండలానికి చెందిన పార్వతమ్మ (45)కు అకస్మాత్తుగా బ్రెయిన్ స్ట్రోక్ లక్షణాలు కనిపించాయి. ఎడమ చేయి లాగడం, మూతి వంకరగా మారడం, ఎడమ కాలు అచేతనంగా పడిపోవడంతో కుటుంబసభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. పరిస్థితిని గమనించిన కుటుంబసభ్యులు ఆమెను వెంటనే నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి ఎమర్జెన్సీ విభాగంలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు తక్షణమే చికిత్స ప్రారంభించారు. సీటీ స్కాన్ నిర్వహించి బ్రెయిన్ స్ట్రోక్‌గా నిర్ధారించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అత్యంత ఖరీదైన ప్రత్యేక ఇంజెక్షన్‌ను సకాలంలో అందించి ప్రాణాపాయం నుంచి బయటపడేలా వైద్యులు చర్యలు చేపట్టారు. అనంతరం మహిళను అబ్జర్వేషన్‌లో ఉంచి నిరంతర వైద్య పర్యవేక్షణ అందించారు. చికిత్సకు అనుకూలంగా స్పందించడంతో పార్వతమ్మ ఆరోగ్యం క్రమంగా మెరుగుపడి సాధారణ స్థితికి చేరుకుంది. దీంతో కుటుంబసభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. సకాలంలో సరైన నిర?యం తీసుకుని చికిత్స అందించిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.శంకర్‌ను పలువురు అభినందించారు. అలాగే డిపార్ట్‌మెంట్ హెచ్‌ఓడీ డా.శకుంతలను డిప్యూటీ సూపరింటెండెంట్ డా.వి.శేఖర్ ప్రత్యేకంగా అభినందిస్తూ, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న మెరుగైన వైద్య సేవలను ప్రశంసించారు.

## జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో కారుకొండ పాఠశాల ప్రతిభ....



బిజినపల్లి**ఆకాంక్ష డిసెంబర్ 29:** నాగర్‌కర్నూల్ జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన%--%జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌ను జిల్లాలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో సోమవారం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ సైన్స్ ఫెయిర్‌లో జిల్లావ్యాప్తంగా పలు పాఠశాలల విద్యార్థులు తమ సృజనాత్మక ప్రతిభను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో బిజినపల్లి మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల కారుకొండ విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గైడ్ టీచర్ల సహకారంతో విద్యార్థులు ఇన్స్పైర్ విభాగంలో "వ్యవసాయ రంగంలో రోబోలు" అనే అంశంపై రూపొందించిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. సుస్థిర వ్యవసాయ అభివృద్ధి, సేంద్రియ వ్యవసాయం వంటి కీలక అంశాలను ఆధారంగా చేసుకొని మొత్తం మూడు ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శనకు తీసుకురావడం విశేషం. కారుకొండ పాఠశాల విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను జిల్లా కలెక్టర్ ఆసక్తిగా పరిశీలించి, వారి ఆలోచనా విధానం, శాస్త్రీయ దృక్పథాన్ని అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటి వినూత్న ఆవిష్కరణలు వ్యవసాయ రంగానికి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి, బిజినపల్లి మండల విద్యాధికారి రఘునందన్ శర్మ, ప్రధానోపాధ్యాయులు రామకృష?, ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, శ్రీకాంత్, చైతన్య పాల్గొన్నారు. అలాగే విద్యార్థులు నిహారిక, వైష?వి, మధు, అభిలాష్ తమ ప్రాజెక్టుల ద్వారా అందరి ప్రశంసలు అందుకున్నారు.

## హన్మకొండలో బాల వికాస నీటి శుద్ధీకరణ పథకం శిక్షణ కార్యక్రమం...



రామగిరి,**ఆకాంక్ష డిసెంబర్ 29:** గ్రామీణ ప్రాంతాల్లో స్వఛ్ఛమైన తాగునీటి సరఫరాను మరింత మెరుగుపర్చే లక్ష్యంతో హన్మకొండలో బాల వికాస నీటి శుద్ధీకరణ పథకం గ్రామ నాయకుల శిక్షణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ గ్రామ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య, ఉప సర్పంచ్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్‌తో పాటు వార్డు సభ్యులు కాల్వ రజిత%--%శ్రీనివాస్, కన్నూరి శశికుమార్ హాజరయ్యారు. గ్రామస్థాయిలో తాగునీటి సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి అవసరమైన సాంకేతిక అంశాలపై వారికి విస్తృత అవగాహన కల్పించారు. శిక్షణ సందర్భంగా స్వఛ్ఛమైన తాగునీటి ప్రాముఖ్యత నీటి శుద్ధీకరణ విధానాలు, ప్లాంట్ నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రజల ఆరోగ్య భద్రతకు తాగునీటి నాణ్యత ఎంత కీలకమో వివరించారు. బాల వికాస నీటి శుద్ధీకరణ పథకాన్ని గ్రామాల్లో విజయవంతంగా అమలు చేయడంలో గ్రామ నాయకుల పాత్ర అత్యంత ముఖ్యమని నిర్వాహకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. గ్రామ ప్రజలకు నాణ్యమైన, స్వఛ్ఛమైన తాగునీటిని నిరంతరం అందించాలన్న లక్ష్యంతో ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తమని పాల్గొన్న ప్రజాప్రతినిధులు అభిప్రాయపడ్డారు. ఈ శిక్షణ ద్వారా పొందిన అవగాహనను తమ గ్రామాల్లో అమలు చేసి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తామని వారు తెలిపారు.

### ఘనంగా విశ్రాంత సింగరేణియిల

## ద్వితీయ ఆత్మీయ మహా సమ్మేళనం...





రామగిరి,**ఆకాంక్ష డిసెంబర్ 29:** ఆల్ సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశ్రాంత సింగరేణి కార్మికుల ద్వితీయ ఆత్మీయ మహా సమ్మేళనం సోమవారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని సాయి రామ్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సింగరేణి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో విశ్రాంత కార్మికులు హాజరై సభను విజయవంతం చేశారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా సీఎంపీఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ పాల్గొని ప్రసంగించారు.



సింగరేణి సంస్థ అభివృద్ధిలో విశ్రాంత కార్మికులు కీలక పాత్ర పోషించారని, వారి సేవలు ఎప్పటికీ మరువలేనివని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా కార్మికుల సంక్షేమానికి సంబంధించిన సమస్యలపై సంఘం ద్వారా ఐక్యంగా పోరాటం కొనసాగించాలని సూచించారు. సంఘ నాయకులు మాట్లాడుతూ పెన్షన్, సీఎంపీఎఫ్, వైద్య సదుపాయాలు వంటి అంశాలపై విశ్రాంత కార్మికులు ఏకతాటిపై నిలబడి హక్కుల సాధన కోసం ముందుకు సాగాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ ఆత్మీయ మహా సమ్మేళనం ద్వారా పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ పరస్పర అనుబంధాన్ని మరింత బలోపేతం చేసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు, విశ్రాంత ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

## నాగర్‌కర్నూల్ జిల్లా పాలెం గ్రామంలో వీధి కుక్కల బెడద....



బిజినేపల్లి,**ఆకాంక్ష డిసెంబర్ 29:** నాగర్‌కర్నూల్ జిల్లాలోని బిజినేపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో వీధి కుక్కల బెడద రోజురోజుకు పెరుగుతూ గ్రామస్తులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ముఖ్యంగా చిన్న పిల్లలు ఇంటి బయటకు వెళ్లి ఆడుకోవాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. వీధుల్లో గుంపులుగా తిరుగుతున్న కుక్కలు పెద్దలను కూడా వెంబడించి కరుస్తుండటంతో గ్రామంలో భయాందోళన వాతావరణం ఏర్పడింది. వీధి కుక్కల దాడుల వల్ల రెబ్బీస్ వంటి ప్రాణాంతక వ్యాధులు సోకే ప్రమాదం ఉందని గ్రామ యువకులు హెచ్చరిస్తున్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలంటూ సోమవారం పాలెం గ్రామపంచాయతీ సెక్రటరీకి గ్రామ యువకులు వినతి పత్రం సమర్పించారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్పందించిన గ్రామపంచాయతీ సెక్రటరీ వీధి కుక్కల నివారణ కోసం అవసరమైన చర్యలు వెంటనే చేపడతామని హామీ ఇచ్చారు. గ్రామంలో కుక్కల నియంత్రణ, వ్యాధుల నివారణకు సంబంధిత శాఖల సహకారంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్. బాలరాజు, ఆనంద్ సింగ్, జయప్రకాష్, రాము, గణేష్, శివాజీ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో ప్రజల భద్రత కోసం అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం...

### ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు... కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్**ఆకాంక్ష డిసెంబర్ 29:** గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని, అటువంటి అక్రమాలకు పాల్పడితే సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పష్టంచేశారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సలహా సంఘ సమావేశంలో ఆయన ఈ హెచ్చరికలు చేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ కలిపి 183 ఆసుపత్రుల్లో లింగ నిర్ధారణకు పాల్పడితే స్కానింగ్ సెంటర్లు, ఆసుపత్రుల అనుమతులను రద్దు చేయడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కలెక్టర్ ప్రకటించారు. జిల్లాలో ప్రస్తుతం 39 స్కానింగ్ సెంటర్లకే చట్టబద్ధ అనుమతులు ఉన్నాయని, అనుమతులు లేని చోట్ల అల్ట్రాసౌండ్, స్కానింగ్ పరికరాల వినియోగం పూర్తిగా నిషేధమని తెలిపారు. స్కానింగ్ సెంటర్లపై ప్రత్యేక నిఘా పెట్టాలని అధికారులను ఆదేశించారు. లింగ నిర్ధారణ అనంతరం జరుగుతున్న అక్రమ అబార్షన్లే ఆడపిల్లల నిష్పత్తి తగ్గడానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. జిల్లాలో ఆడపిల్లల నిష్పత్తి ఆందోళనకర స్థాయిలో ఉందని, ప్రతి 1000 అబ్బాయిలకు కేవలం 890 అమ్మాయిలే ఉన్నారని వివరించారు. గర్భస్థ పూర్వ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం 1994 నుంచే అమలులో ఉందని, ఆడ లేదా మగ శిశువు అని ముందే నిర్ధారించడం నేరమని ప్రతి ఒక్కరూ గ్రహించాలని కలెక్టర్ సూచించారు. అబార్షన్లు చేసే డాక్టర్లు, ఆసుపత్రులపై కూడా చట్టప్రకారం కేసులు తప్పవని హెచ్చరించారు. స్కూళ్లు,కాలేజీల్లో ఈ చట్టంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి యువతలో చైతన్యం తీసుకు రావాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి నాయక్‌తో పాటు జిల్లా శిశు సంక్షేమ, చైల్డ్ ప్రొటెక్షన్ శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో లింగ సమతుల్యత పరిరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో కఠినంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

## నాగర్ కర్నూల్ జిల్లా ప్రజావాణిలో 07 ఫిర్యాదులు..

### పరిష్కారానికి అదనపు ఎస్పీ ఆదేశాలు...



నాగర్ కర్నూల్, **ఆకాంక్ష డిసెంబర్ 29:** నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి మొత్తం ఏడుగురు ఫిర్యాదుదారులు హాజరయ్యారు. వారి సమస్యలను జిల్లా అడిషనల్ ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు స్వయంగా విని, పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల్లో భూ వివాదాలకు సంబంధించినవి ఐదు కాగా, తగు న్యాయం కల్పించాలనే అంశాలపై రెండు ఫిర్యాదులు నమోదయ్యాయి. ప్రతి ఫిర్యాదును గమనించిన అడిషనల్ ఎస్పీ, వాటిపై నిర్లక్ష్యం చూపకుండా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఫిర్యాదు దారుల సమస్యలు సకాలంలో పరిష్కారమయ్యేలా విచారణ వేగవంతం చేయాలని, బాధితులకు న్యాయం జరిగే విధంగా చట్టపరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు రావడానికి అవకాశం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదుపై సమగ్రంగా విచారణ జరిపి, అవసరమైన చర్యలు చేపడతామని అధికారులు స్పష్టం చేశారు.

### సాయికృష? ఫర్టిలైజర్స్‌లో తనిఖీలు..

## 150 టన్నుల ఎరువుల స్వాధీనం

### వ్యవసాయ శాఖ ఆదేశాలతో నరసరావుపేట సాయి కృష? ఫర్టిలైజర్స్ ఎరువుల షాపులో అధికారులు తనిఖీలు నిర్వహించారు....



సాయికృష? ఫర్టిలైజర్స్‌లో తనిఖీలు.. 150 టన్నుల ఎరువుల స్వాధీనంవ్యవసాయ శాఖ ఆదేశాలతో నరసరావుపేట సాయి కృష? ఫర్టిలైజర్స్ ఎరువుల షాపులో అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఐదు స్టోరేజ్ పాయింట్స్ ఎరువులను పరిశీలించారు. సరైన రికార్డులు లేవని, ఎరువుల నిల్వలలో వ్యత్యాసం గుర్తించారు. ఈ మేరకు 150 టన్నుల ఎరువులను స్వాధీనం చేసుకున్నట్లు పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు సహాయ వ్యవసాయ సంచాలకులు మురళీ కృష? తెలిపారు. వాటి విలువ రు. 40.7 లక్షలు ఉంటుందని తెలిపారు. ఆ డీలరుపై కేసు నమోదు చేసేమన్నారు. ఈ తనిఖీల్లో వ్యవసాయ అదికారులు కె. వెంకటరావు, ఐ. శాంతి ఏఈవో కె. బ్రహ్మయ్య పాల్గొన్నారు

# బంగారం అమ్మడం గోల్డ్ లోన్: రెండింటిలో ఏది బెస్ట్..? ఈ లెక్కలు తెలుసుకోండి..

బంగారం అమ్మడం Vs గోల్డ్ లోన్: రెండింటిలో ఏది బెస్ట్..? ఈ లెక్కలు తెలుసుకోండి. భారతీయ కుటుంబాల్లో బంగారం కేవలం ఆభరణం మాత్రమే కాదు ఆపత్కాలంలో ఆదుకునే అతిపెద్ద ఆర్థిక భరోసా. ప్రస్తుతం అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో బంగారం, వెండి ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. చాలామంది తమ వద్ద ఉన్న బంగారాన్ని అమ్ముకోవాలా లేక దానిపై రుణం తీసుకోవాలా అనే సందిగ్ధంలో ఉంటారు. దీన్ని గురించి ఈ స్టోరీలో తెలుసుకుందాం..బంగారం అమ్మడం %ఎం% గోల్డ్ లోన్: రెండింటిలో ఏది బెస్ట్..? ఈ లెక్కలు తెలుసుకోండి..భారతీయ కుటుంబాల్లో బంగారం కేవలం ఆభరణం మాత్రమే కాదు, ఆపత్కాలంలో ఆదుకునే అతిపెద్ద ఆర్థిక భరోసా. ప్రస్తుతం అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో బంగారం, వెండి ధరలు ఆకాశాన్ని తాకుతుండటంతో.. చాలామంది తమ వద్ద ఉన్న బంగారాన్ని అమ్ముకోవాలా లేక దానిపై రుణం తీసుకోవాలా అనే డౌట్ చాలా మందిలో ఉంటుంది.

**బంగారం అమ్మడం లాభమా? గోల్డ్ లోన్ తీసుకోవడం మేలా?**

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, అమెరికా డాలర్ బలహీనపడటం వంటి కారణాలతో పసిడి ధరలు సరికొత్త రికార్డులను సృష్టిస్తున్నాయి. 2025లో ఇప్పటివరకు బంగారం 70శాతం, వెండి ఏకంగా 150శాతానికి పైగా లాభపడి 1979 నాటి రికార్డులను తిరగరాశాయి. ఈ క్రమంలో బంగారాన్ని నగదుగా మార్చుకునే విషయంలో ఈ కింది అంశాలను గమనించాలి.

**అమ్మితే నష్టమా?**

సాధారణంగా ఆభరణాలను అమ్మడం ఆర్థికంగా నష్టదాయకమని విశ్లేషకులు చెబుతున్నారు. ఎందుకంటే.. ఆభరణాలను అమ్మేటప్పుడు మేకింగ్ ఛార్జీలు, జీఎస్టీ వంటివి పోగా సుమారు 25శాతం విలువను మీరు వెంటనే కోల్పోతారు. భారతీయులకు బంగారం వారసత్వ సంపద. అమ్మడం వల్ల ఆ సెంటిమెంట్ దెబ్బతింటుంది. మళ్ళీ అదే నగలను కొనాలంటే రెట్టింపు ఖర్చు అవుతుంది.

**గోల్డ్ లోన్ ఎందుకు బెటర్**

ఆర్‌బీఐ డేటా ప్రకారం.. 2025 అక్టోబర్‌లో గోల్డ్ లోన్లు 128.5శాతం పెరిగి రూ. 3.38 లక్షల కోట్లకు చేరుకున్నాయి. దీనికి కారణాలు.. రుణం తీసుకుంటే బంగారం మీ దగ్గరే ఉంటుంది. ధరలు పెరిగితే ఆ లాభం కూడా మీకే చెందుతుంది. ఏప్రిల్ 2026 నుండి అమలులోకి రానున్న నిబంధనల ప్రకారం.. రూ. 2.5 లక్షల లోపు రుణాలకు బంగారం విలువలో 85శాతం వరకు, రూ. 5 లక్షల పైన



75శాతం వరకు రుణం పొందవచ్చు. బ్యాంకుల్లో వడ్డీ రేట్లు 8శాతం నుండి 12.5శాతం మధ్య ఉంటాయి. ఇది పర్సనల్ లోన్ల కంటే చౌక.

**పన్ను ప్రయోజనాలు**

అమ్మితే పన్ను: బంగారాన్ని అమ్మితే వచ్చే లాభాలపై మూలధన లాభాల పన్ను చెల్లించాలి. 3 ఏళ్ల తర్వాత అమ్మితే ఇండెక్సేషన్ ప్రయోజనాలతో 20శాతం పన్ను పడుతుంది.

**లోన్‌పై పన్ను లేదు: గోల్డ్ లోన్ తీసుకోవడం వల్ల ఎటువంటి పన్ను బాధ్యత ఉండదు. ఎందుకంటే ఇక్కడ యాజమాన్యం మారడం లేదు.**

రుణదాతను ఎంచుకోవడం ఎలా?

వడ్డీ రేట్లు రుణదాతను బట్టి మారుతుంటాయి:

ప్రభుత్వ బ్యాంకులు: 8.05శాతం 9.15శాతం

ప్రైవేట్ బ్యాంకులు: 8.75శాతం 10.60శాతం

NBFC\T (ముత్తూట్, మణప్పురం వంటివి): 9శాతం 27శాతం

**అడుగు వేసే ముందు..**

మీరు బంగారు రుణం తీసుకునే ముందు మీ యజమాని నుండి సాఫ్ట్ లోన్, కుటుంబ సభ్యుల నుండి సాయం లేదా పాలసీలపై రుణం తీసుకునే అవకాశాలను పరిశీలించండి. ఇవి గోల్డ్ లోన్ కంటే తక్కువ ఒత్తిడితో కూడుకున్నవి. ఒకవేళ గోల్డ్ లోన్ తీసుకుంటే ఖచ్చితమైన తిరిగి చెల్లింపు ప్రణాళికను ముందే వేసుకోండి.. లేదంటే మీ సంపదను కోల్పోయే ప్రమాదం ఉంది.

# బంగారం vs వెండి.. 2026లో ఏది కొంటే లాభం.. కనకవర్షం కురిపించేది ఇదే..

Gold vs Silver: 2025లో బంగారం, వెండి భారీ లాభాలనిచ్చాయి. కేంద్ర బ్యాంకుల కొనుగోళ్లు, భౌగోళిక రాజకీయ అనిశ్చితి ధరల పెరుగుదలకు కారణాలు. మరి కొత్త సంవత్సరంలో వీటి ధరలు ఎలా ఉంటాయి. దేనిలో పెట్టుబడి పెడితే ఎక్కువ లాభాలు వస్తాయి..? దీనిపై నిపుణులు ఏమంటున్నారు..? అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం..బంగారం, వెండి ధరలు గత ఏడాది కాలంగా అంతకంతకూ పెరుగుతూ ఇన్వెస్టర్లకు భారీ లాభాలను తెచ్చిపెట్టాయి. గడిచిన ఏడాది కాలంగా స్టాక్ మార్కెట్ కంటే బులియన్ మార్కెట్ ఇన్వెస్టర్లకు కనకవర్షం కురిపించింది. నిఫ్టీ 50 కేవలం 10.18శాతం రాబడిని ఇస్తే.. బంగారం 78శాతం, వెండి ఏకంగా 144శాతం లాభాలను అందించాయి. ఈ నేపథ్యంలో 2026 సంవత్సరంలో ఈ విలువైన లోహాల ప్రస్థానం ఎలా ఉండబోతోంది? నిపుణుల అంచనాలు ఏంటి? అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.రికార్డు స్థాయిలో ధరల పెరుగుదలగత డిసెంబర్ 2024లో రూ.75,233 వద్ద ఉన్న బంగారం ధర.. ఇప్పుడు రూ.1,33,589కి చేరింది. అదే సమయంలో వెండి కిలోకు రూ. 85,146 నుండి రూ. 2,08,062కి ఎగబాకింది. ప్రపంచ దేశాల కేంద్ర బ్యాంకుల కొనుగోళ్లు, అమెరికా సుంకాల విధింపు వల్ల ఏర్పడిన ఆర్థిక అనిశ్చితి ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలుగా నిలిచాయి.2026లో ధరల అంచనా: ఎంత పెరగవచ్చు?నిపుణుల విశ్లేషణ ప్రకారం.. 2026లోనూ పసుపు, తెలుపు లోహాల జోరు కొనసాగనుంది. బంగారం రూ.1,50,000 నుంచి 1,65,000 చేరే అవకాశం ఉంది. కిలో వెండి రూ.2,30,000 %-% రూ.2,50,000 చేరే అవకాశం ఉంటుంది. ఆనంద్ రతి డైరెక్టర్ నవీన్ మాథుర్ అభిప్రాయం ప్రకారం.. వడ్డీ రేట్ల తగ్గింపు, బలహీనపడుతున్న డాలర్, భౌగోళిక రాజకీయ పరిస్థితులు బంగారానికి మద్దతునిస్తాయి. అయితే శాతం పరంగా చూస్తే బంగారం కంటే వెండి మెరుగైన రాబడిని ఇచ్చే అవకాశం ఉంది.పరిశ్రమల్లో డిమాండ్ ఎక్కువగా ఉండటం, సరఫరా తక్కువగా ఉండటం వల్ల వెండి ధరలు వేగంగా పెరిగే అవకాశం ఉందని రిద్ధి సిద్ధి బులియన్స్ %వీణ% పృథ్వీరాజ్ కొఠారి తెలిపారు. ముఖ్యంగా 2026 మొదటి అర్ధభాగంలో వెండి దూసుకుపోవచ్చు. పోర్ట్‌ఫోలియో స్థిరత్వం కోసం బంగారం ఎప్పుడూ ఉత్తమమైనది. మార్కెట్ ఒడిదుడుకులను తట్టుకోవడానికి ఇది ఒక రక్షణ కవచంలా




పనిచేస్తుందని చెప్పారు.పెట్టుబడి వ్యూహంనిపుణులు ఇచ్చే సలహా ఏంటంటే.. బంగారంపై దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం %ూ౫ూ% పద్ధతిలో పెట్టుబడి పెట్టడం శ్రేయస్కరం. ఇది సగటు కొనుగోలు వ్యయాన్ని తగ్గిస్తుంది. వెండిలో అస్థిరత ఎక్కువ. కాబట్టి మార్కెట్ తగ్గినప్పుడు ఏకమొత్తంగా లేదా క్రమబద్ధమైన %ూ౫ూ%ల ద్వారా చిన్న మొత్తాల్లో పెట్టుబడి పెట్టాలని %ూూూ% క్యాపిటల్ వైస్ ప్రెసిడెంట్ సిద్ధార్థ్ జైన్ సూచించారు.సంవత్సరం ప్రారంభంలో 87గా ఉన్న బంగారం-వెండి నిష్పత్తి ప్రస్తుతం 64.70కి పడిపోయింది. ఈ నిష్పత్తి తగ్గడం అంటే వెండి ధర వేగంగా పెరుగుతోందని అర్థం. చారిత్రాత్మక పరిస్థితులను బట్టి చూస్తే వెండి తన దూకుడును కొనసాగిస్తూ బంగారం ధరతో ఉన్న వ్యత్యాసాన్ని మరింత తగ్గించే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. 2026లో కూడా బంగారం, వెండి సానుకూల ధోరణిలోనే ఉంటాయని అని ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అక్ష కాంబోజ్ తెలిపారు. అయితే ఇన్వెస్టర్లు తమ రిస్క్ సామర్థ్యాన్ని బట్టి స్థిరత్వం కోసం బంగారాన్ని, అధిక లాభాల కోసం వెండిని ఎంచుకోవాలని వారు సూచిస్తున్నారు.

# Hybrid Cars Mileage లీటరుకు 28.65 కి.మీ

# మైలేజ్.. ఈ 10 హైబ్రిడ్ కార్ల గురించి మీకు తెలుసా?




ఈ రోజుల్లో మీరు కూడా మీ కోసం కొత్త హైబ్రిడ్ కారు కొనాలని ప్లాన్ చేస్తుంటే, మైలేజ్ పరంగా గొప్పగా ఉండే 10 కార్ల గురించి తెలుసుకోండి. మైలేజీ పరంగా మార్కెట్లో హవా కొనసాగిస్తున్నాయి. మీరు తక్కువ ధరల్లో..

భారతదేశంలో పెట్రోల్, డీజిల్, CNG ధరలు పెరగడం వల్ల EVలు,హైబ్రిడ్ కార్ల పట్ల ప్రజల ఆసక్తి పెరిగింది. ముఖ్యంగా అధిక మైలేజ్ కలిగిన హైబ్రిడ్ కార్లకు డిమాండ్ గణనీయంగా పెరిగింది. నేడు బడ్జెట్ నుండి కోట్ల విలువైన లగ్జరీ సూపర్ కార్ల వరకు గొప్ప మైలేజీని అందించే ఎంపికలు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. ఇటీవలి నెలల్లో మారుతి సుజుకి విక్టోరిస్ నుండి టయోటా హైరైడర్,హైక్రాస్ వరకు వాహనాల బంపర్ అమ్మకాలు దీనికి ప్రత్యక్ష ఉదాహరణ. అటువంటి పరిస్థితిలో మైలేజ్ పరంగా సూపర్ కంటే ఎక్కువ ఉన్న 10 హైబ్రిడ్ కార్ల గురించి తెలుసుకుందాం.శీతాకాలంలో ఈ కూరగాయను పండించండి.. తక్కువ ఖర్చుతో రెట్టింపు ఆదాయం!విక్టోరిస్: మారుతి సుజుకి కొత్త మిడ్‌సైజ్ %SUV% విక్టోరిస్ మైలేజ్ పరంగా అందరినీ మించిపోతోంది. విక్టోరిస్ హైబ్రిడ్ వేరియంట్ ఎక్స్-షోరూమ్ ధర రూ. 10.50 లక్షల నుండి రూ. 19.99 లక్షలు. మైలేజ్ లీటరుకు 28.65 కి.మీ. చిన్న బడ్జెట్‌లో గరిష్టంగా ఆదా చేయాలనుకునే వారికి ఇది గొప్ప ఎంపిక.

**టయోటా అర్బన్ క్రూయిజర్ హైరైడర్:** టయోటా అర్బన్ క్రూయిజర్ హైరైడర్ మారుతి సుజుకి గ్రాండ్ విటారా ప్లాట్‌ఫామ్‌పైనే నిర్మించింది. ఈ మిడ్-సైజ్ ఎక్స్-షోరూమ్ ధర రూ. 10.95 లక్షల నుండి ప్రారంభమై రూ. 19.76 లక్షల వరకు ఉంటుంది. ఈ లీటరుకు 27.97 కి.మీ మైలేజీని అందిస్తుంది. గ్రాండ్ విటారా దాని బలమైన హైబ్రిడ్ టెక్నాలజీకి ప్రసిద్ధి చెందింది. దీని ఎక్స్-షోరూమ్ ధర రూ. 10.77 లక్షల నుండి ప్రారంభమై రూ. 19.72 లక్షల వరకు ఉంటుంది. దీని అతిపెద్ద లక్షణం దాని మైలేజ్ 27.97 కిమీ/లీ వరకు ఉంటుంది. ఇది సుదూర ప్రయాణానికి చాలా సరసమైనదిగా చేస్తుంది.టయోటా ఇన్నోవా హైక్రాస్: టయోటా ఇన్నోవా హైక్రాస్ మైలేజ్ దృక్పథాన్ని మార్చి పెద్ద %వీూఎ%గా రూపాంతరం చెందింది. ఎక్స్-షోరూమ్ ధర రూ. 18.16 లక్షల నుండి రూ. 30.83 లక్షల వరకు ఉన్న ఈ కారు లీటర్‌కు 23.24 కి.మీ. మైలేజీని అందిస్తుంది. పెద్ద కుటుంబాలకు ఇది అత్యంత సౌకర్యవంతమైన, సరసమైన ఎంపిక.

**హోండా సిటీ హైబ్రిడ్:** హోండా సిటీ హైబ్రిడ్ మిడ్-సైజ్ సెడాన్ కారు ప్రియులకు ఒక గొప్ప ఎంపిక. దీని ధర రూ. 19.48 లక్షలు (ఎక్స్-షోరూమ్). హోండా సిటీ హైబ్రిడ్ లీటర్‌కు 27.13 కి.మీ. మైలేజీని ఇస్తుంది. HEV టెక్నాలజీ నగరం, హైవేలపై సజావుగా ప్రయాణించడానికి వీలు కల్పిస్తుంది.

**టయోటా కామ్రీ:** టయోటా క్యామ్రీ ప్రీమియం సెడాన్ విభాగంలో హైబ్రిడ్ కారుకు గొప్ప ఉదాహరణ. రూ. 47.48 లక్షల ఎక్స్-షోరూమ్ ధరతో ఈ కారు లగ్జరీ ఫీచర్లను మాత్రమే కాకుండా 25.49 కి.మీ/లీ మైలేజీని కూడా అందిస్తుంది.

**లెక్సస్ ES:** మీరు లగ్జరీతో కూడిన హైబ్రిడ్‌ను ఆస్వాదించాలనుకుంటే లెక్సస్ ESఒక గొప్ప ఎంపిక. రూ. 62.65 లక్షల నుండి రూ. 68.23 లక్షల ఎక్స్-షోరూమ్ ధరతో ఈ ప్రీమియం కారు లీటరుకు 18 కి.మీ మైలేజీని అందిస్తుంది.

**BMWM5** హైబ్రిడ్: కొత్త BMWM5 ఒక ప్లగ్-ఇన్ హైబ్రిడ్ సూపర్ కార్. దీని ఎక్స్-షోరూమ్ ధర రూ. 2.01 కోట్లు. ఈ కారు హైబ్రిడ్ మోడ్‌లో 49.75 మైలేజీని ఇస్తుంది. వేగంతో పాటు ఆధునిక సాంకేతికతను కోరుకునే వారి కోసం ఇది

**టయోటా వెల్‌ఫైర్:** టయోటా వెల్‌ఫైర్ భారతదేశంలోని అత్యంత విలాసవంతమైన %వీూఎ%లలో ఒకటి. దీని ఎక్స్-షోరూమ్ ధర రూ. 1.20 కోట్ల నుండి రూ. 1.30 కోట్ల మధ్య ఉంటుంది. దీని పెద్ద పరిమాణం, లగ్జరీ ఉన్నప్పటికీ హైబ్రిడ్ అయినప్పటికీ ఇది లీటరుకు 16 కి.మీ మైలేజీని అందించగలదు.

## 2026లో ఇన్వెస్టర్లకు పండగే.. ఈ 4 రంగాల్లో పెట్టుబడి పెడితే మీ అదృష్టం మారడం ఖాయం..



2026వ సంవత్సరం ఇన్వెస్టర్లకు ఒక అద్భుతమైన అవకాశంగా మారబోతోంది. గ్లోబల్ వడ్డీ రేట్ల తగ్గింపు, కార్పొరేట్ లాభాల పెరుగుదల దీనికి కారణం. భారత ఆర్థిక వ్యవస్థ సత్తా, మారుతున్న సాంకేతికత నేపథ్యంలో ఇన్వెస్టర్ల పోర్ట్‌ఫోలియోను లాభాల బాట పట్టించబోయే కీలక రంగాలు ఏవి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం..భారత స్టాక్ మార్కెట్ సరికొత్త శిఖరాలను అధిరోహించేందుకు సిద్ధమవుతోంది. 2025లో ఎదురైన సవాళ్లను అధిగమించి 2026 నాటికి నిఫ్టీ-50 ఇండెక్స్ 28,000 మార్కును చేరుకోవచ్చని మార్కెట్ విశ్లేషకులు జోస్యం చెబుతున్నారు. గ్లోబల్ మార్కెట్లలో వడ్డీ రేట్ల తగ్గింపు, భారత కార్పొరేట్ రంగంలో పెరుగుతున్న లాభాలు ఇందుకు ప్రధాన కారణం కానున్నాయి. అయితే పాత పద్ధతుల్లో కాకుండా.. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా పెట్టుబడులు పెట్టే వారికే జాక్‌పాట్ తగిలే అవకాశం ఉంది. రాబోయే రెండేళ్లలో మార్కెట్‌ను శాసించబోయే ఆ కీలక రంగాలు ఇవే..భారత్ ఇప్పుడు అంతర్జాతీయ కంపెనీలకు కేవలం బ్యాక్ ఆఫీస్ కాదు.. వ్యూహాత్మక నిర్ణయ కేంద్రం. గ్లోబల్ కంపెనీలు తమ రీసెర్చ్ సెంటర్లను భారత్‌లో ఏర్పాటు చేస్తుండటంతో అత్యాధునిక సౌకర్యాలున్న ఆఫీస్ వర్క్‌స్పేస్‌లకు డిమాండ్ పెరిగింది. కమర్షియల్ రియల్ ఎస్టేట్, కో-వర్కింగ్ స్పేస్ సర్వీసులు అందించే కంపెనీలు దీర్ఘకాలికంగా లాభాలను అందించవచ్చు.భారత్ ఇప్పుడు కేవలం ఐటీ సేవల దేశం మాత్రమే కాదు ఏఐ హబ్‌గా మారుతోంది. గూగుల్, మెటా వంటి దిగ్గజాలు సుమారు 90 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడులతో భారత ఏఐ మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తున్నాయి. 2026 ఫిబ్రవరిలో జరగబోయే ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ ఈ రంగానికి టర్నింగ్ పాయింట్ కానుంది.స్వదేశీ అవసరాల కోసం రూపొందిస్తున్న స్మాల్ లాంగ్వేజ్ మోడల్స్ అభివృద్ధి చేసే కంపెనీలపై కన్నేయడం లాభదాయకం.ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు పెరుగుతున్నప్పటికీ, ఛార్జింగ్ స్టేషన్ల కొరత ప్రధాన సమస్యగా ఉంది. దాదాపు 45 శాతం మంది ఈవీ యజమానులు పబ్లిక్ ఛార్జింగ్ పాయింట్ల కోసమే వెతుకుతున్నారు. కేంద్రం అందిస్తున్న భారీ సబ్సిడీలతో ఈవీ ఛార్జింగ్ నెట్‌వర్క్ నిర్మించే కంపెనీల షేర్లకు 2026లో విపరీతమైన గిరాకీ ఉండవచ్చు.

**లగ్జరీ వస్తువులు**

భారతీయుల తలసరి ఆదాయం పెరుగుతుండటంతో వినియోగదారుల ధోరణి మారుతోంది. సాధారణ వస్తువుల కంటే ప్రీమియం ఉత్పత్తులకు ఆదరణ పెరుగుతోంది.హై-ఎండ్ రియల్ ఎస్టేట్, లగ్జరీ కార్లు, ఖరీదైన వాచీలు, ప్రీమియం ఎలక్ట్రానిక్స్ రంగంలోని కంపెనీల ఆదాయాలు 2026లో రెండంకెల వృద్ధిని నమోదు చేసే అవకాశం ఉంది.

**ఇన్వెస్టర్లకు సూచన**

2026వ సంవత్సరం భారత మార్కెట్‌కు ఒక మైలురాయిగా నిలవనుంది. గ్రీన్ ఎనర్జీ, ఏఐ, ప్రీమియం మ్యానుఫ్యాక్చరింగ్ రంగాల్లో పటిష్టమైన ఫండమెంటల్స్ ఉన్న కంపెనీలను ఎంచుకోవడం ద్వారా మదుపరులు సంపదను సృష్టించుకోవచ్చు. స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. పెట్టుబడి పెట్టే ముందు మీ ఆర్థిక సలహాదారుని సంప్రదించడం ఉత్తమం.)

## కేవలం రోజుకు 333 డిపాజిట్‌తో చేతికి రూ.17 లక్షలు.. పోస్టాఫీసులో బెస్ట్ స్కీమ్!

కేవలం రోజుకు 333 డిపాజిట్‌తో చేతికి రూ.17 లక్షలు.. పోస్టాఫీసులో బెస్ట్ స్కీమ్!




***Post OfficeScheme:*** పోస్ట్ ఆఫీసులలో చాలా రకాల పథకాలు ఉన్నాయి. ఇందులో పెట్టుబడి పెట్టినట్లయితే మెచ్యూరిటీ సమయానికి మంచి రాబడి అందుకోవచ్చు. అంతేకాదు ప్రభుత్వం ప్రభుత్వం నుంచి హామీ ఇచ్చే పథకాలు ఉన్నాయి. ఈ పథకంలో మీరు పెట్టుబడి పెడితే..ఈ రోజుల్లో డబ్బులు సంపాదిం చాలనుకుంటే రకరకాల ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్స్ ఉన్నాయి. ఇక ప్రభుత్వం నుంచి హామీ ఇచ్చే ప్లాన్స్ పోస్టాఫీసులలో చాలా ఉన్నాయి. ఎందులో పెట్టిన పెట్టుబడికి ఎలాంటి ప్రమాదం ఉండదు. ప్రభుత్వం నుంచి హామీ ఇచ్చే పథకాలలో ఎలాంటి భయం లేకుండా పెట్టుబడి పెట్టవచ్చు. ఎటువంటి రిస్క్ తీసుకోకుండానే మీకు భారీ రాబడిని ఇచ్చే అనేక పోస్టాఫీస్ పథకాలు ఉన్నాయి. వీటిలో కొన్ని పథకాలలో మీరు రూ. 100 నుండి పెట్టుబడి పెట్టవచ్చు. అటువంటి ఒక ప్రత్యేకమైన పథకంలో రూ. 333 పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు రూ. 17 లక్షల వరకు సంపాదించవచ్చు. పోస్టాఫీసు ఈ పథకంలో మీ డబ్బును కోల్పోతామనే భయం ఉండదు. దీనితో పాటు మీరు వాగ్దానం చేసిన రాబడిని కూడా పొందుతారు. అంటే మీరు ఏ విధంగానూ మోసపోరు. అందుకే ఈ పథకంలో పెట్టుబడి పెట్టే వారి సంఖ్య ఎక్కువగా ఉంది.పోస్టాఫీసు ఈ పథకాన్ని రికరింగ్ డిపాజిట్ అంటారు. మీరు ఈ పథకంలో ప్రతిరోజూ రూ. 333 పెట్టుబడి పెడితే మీరు రూ. 17 లక్షల నిధిని సేకరించవచ్చు. ఈ పథకం మెచ్యూరిటీ 5 సంవత్సరాలు. ఈ పథకంలో జమ చేసిన మొత్తంపై మీకు 6.7 శాతం వడ్డీ లభిస్తుంది. ఈ విధంగా మీరు పోస్టాఫీసు పథకంలో పెట్టుబడి పెట్టినట్లయితే మంచి ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చు.మీరు రోజుకు రూ.333 పెట్టుబడి పెడితే మీకు నెలకు దాదాపు రూ.10,000 జమ అవుతుంది. ఆ తర్వాత మీరు 10 సంవత్సరాలు అదే పెట్టుబడిని కొనసాగిస్తే మీరు పెట్టుబడి పెట్టిన మొత్తం రూ.12 లక్షలు అవుతుంది. మెచ్యూరిటీ తర్వాత మీకు వడ్డీతో సహా మొత్తం రూ.17.08 లక్షలు లభిస్తాయి. (గమనిక- ఇందులో అందించిన సమాచారం అవగాహన కోసం మాత్రమే. దేనిలోనైనా పెట్టుబడి పెట్టాలని భావిస్తే నిపుణులను సంప్రదించడం ముఖ్యం

## 9 నెలల్లో రూ.45 కోట్ల రీఫండ్లు అందించిన NCH ఈ-కామర్స్ సంస్థల నుంచి కస్టమర్లకు ఎన్ని కోట్లు వచ్చాయంటే?




నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్ (చీజు) వస్తువులు, సేవల్లో లోపాలపై లేదా అసంతృప్తిపై వినియోగదారులకు అండగా నిలుస్తుంది. ఇటీవల, 2025 ఏప్రిల్-డిసెంబర్ మధ్య, చీజు 45 కోట్లకు పైగా రీఫండ్‌లను సులభతరం చేసింది. ముఖ్యంగా ఈ-కామర్స్, ట్రావెల్ రంగాల నుండి 67,265 ఫిర్యాదులను పరిష్కరించింది. 9 నెలల్లో రూ.45 కోట్ల రీఫండ్లు అందించిన ఈ-కామర్స్ సంస్థల నుంచి కస్టమర్లకు ఎన్ని కోట్లు వచ్చాయంటే? వస్తుసేవలను పొందిన తర్వాత వాటితో సంతృప్తి చెందకపోయినా.. లేదా వస్తువుల్లో ఏదైనా లోపం ఉంటే కూడా మనం కట్టిన డబ్బును తిరిగి పొందవచ్చు. కానీ కొన్ని కంపెనీలు, ఈ కామర్స్ సంస్థలు రీఫండ్‌లు ఇవ్వడంలో ఇబ్బంది పెడతాయి. అలాంటి టైమ్‌లో వినియోగదారులకు నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్ అండగా ఉంటుంది. ఈ ఏడాది 2025 ఏప్రిల్ 25 నుండి డిసెంబర్ 26 వరకు ఎనిమిది నెలల కాలంలో కూడా ఎన్‌హెచ్‌సీ పలు ఫిర్యాదులను పరిష్కరించింది. ఏకంగా రూ.45 కోట్ల విలువైన రీఫండ్‌లను సులభతరం చేసిందని, 31 రంగాలలో రీఫండ్ క్లెయిమ్‌లకు సంబంధించిన 67,265 వినియోగదారుల ఫిర్యాదులను పరిష్కరించిందని శనివారం ప్రకటించారు.ఈ-కామర్స్ రంగం అత్యధిక సంఖ్యలో ఫిర్యాదులు, రీఫండ్‌లను నమోదు చేసింది, 39,965 ఫిర్యాదుల ఫలితంగా రూ.32 కోట్ల రీఫండ్‌లు వచ్చాయి. దీని తర్వాత ట్రావెల్ అండ్ టూరిజం రంగం రూ.3.5 కోట్ల విలువైన 4,050 ఫిర్యాదులు, వాపసులను నమోదు చేసింది. దేశవ్యాప్తంగా వినియోగదారుల ఫిర్యాదులను సమర్థవంతంగా, సకాలంలో వ్యాజ్యాలకు ముందు పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తున్న వినియోగదారుల వ్యవహారాల శాఖ ప్రధాన చొరవ వినియోగదారుల రక్షణ చట్టం, 2019 కింద వ్యాజ్యానికి ముందు దశలో పనిచేస్తున్న NCH,

# 2025లో క్రీడా ప్రపంచాన్ని షేక్ చేసిన నాలుగు విజయాలు ఊరించిన కప్పులు ఎట్టకేలకు ఇంటికొచ్చాయ్

17 ఏళ్ల ఐపీఎల్ నిరీక్షణకు తెరదించి కప్పు కొట్టిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు- 52 ఏళ్ల తర్వాత వన్డే ప్రపంచ కప్ నెగ్గి చరిత్ర సృష్టించిన భారత మహిళల జట్టు




2025 క్రీడా సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రీడాభిమానులకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. దశాబ్దాలుగా ఊరిస్తున్న కలలు ఈ ఏడాది నిజమయ్యాయి. ముఖ్యంగా క్రికెట్, ఫుట్‌బాల్ రంగాల్లో సుదీర్ఘ కాలంగా ట్రోఫీ కోసం ఎదురుచూస్తున్న జట్లు ఎట్టకేలకు విజేతలుగా నిలిచాయి. ఆర్సీబీ ఫ్యాన్స్ కలలు కన్న ఐపీఎల్ ట్రోఫీ నుంచి, అర దశాబ్ద కాలంగా భారత మహిళల జట్టును ఊరిస్తున్న వన్డే ప్రపంచ కప్ వరకు 2025 నిరీక్షణలకు తెరదించిన సంవత్సరంగా నిలిచిపోయింది. మరి ఆ చారిత్రక విజయాల విశేషాలేంటో ఇప్పుడు చూద్దాం.

## ఈ సాలా కప్ నమ్దే నిజం చేసిన ఆర్సీబీ

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు %=జదీ% అభిమానుల 17 ఏళ్ల నిరీక్షణకు ఎట్టకేలకు తెరపడింది. ఐపీఎల్ ప్రారంభమైన 2008 నుంచి ప్రతి ఏటా “ఈ సాలా కప్ నమ్దే” అంటూ ఎదురుచూసిన ఫ్యాన్స్ కు 2025లో ఆ అదృష్టం దక్కింది. ఫైనల్ లో పంజాబ్ కింగ్స్ తో తలపడిన ఆర్సీబీ ఉత్కంఠభరిత పోరాటంలో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిరీ?త 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 190 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ 43 పరుగులు చేయగా, రజత్ పాటిదార్ 26 పరుగులు చేసి జట్టును ఆదుకున్నాడు. అనంతరం 191 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ కింగ్స్ చివరి వరకు పోరాడినా 184 పరుగులకే పరిమితమైంది. శశాంక్ సింగ్ 61 పరుగులతో ఒంటరి పోరాటం చేసినప్పటికీ ఆర్సీబీ బౌలర్లు క్రమశిక్షణతో బౌలింగ్ చేసి జట్టుకు 6 పరుగుల తేడాతో విజయాన్ని అందించారు. భువనేశ్వర్ కుమార్, కృనాల్ పాండ్య తలో రెండు వికెట్లు తీసి పంజాబ్ ను కట్టడి చేశారు. ఈ విజయంతో బెంగళూరు వీధులన్నీ సంబరాల్లో మునిగిపోయాయి. 17 ఏళ్ల ఎదురుచూపుల తర్వాత ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడి ఆర్సీబీ సరికొత్త చరిత్రను లిఖించింది.

## 52 ఏళ్ల తర్వాత విశ్వవిజేతగా భారత మహిళలు

మహిళల క్రికెట్?లోనూ భారత్ అదుతేం చేసింది. ఏకంగా 52 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ భారత మహిళల జట్టు తొలిసారి ఐసీసీ వన్డే ప్రపంచ కప్?ను గెలుచుకుంది. 1973లో ఈ టోర్నీ ప్రారంభమైనప్పటి నుంచి భారత్ కు దక్కని ఈ గౌరవం 2025లో లభించింది. ఫైనల్ లో బలమైన సౌతాఫ్రికా జట్టును 52 పరుగుల తేడాతో ఓడించి హర్మన్‌ప్రీత్ సేన విశ్వవిజేతగా నిలిచింది. భారత ఇన్నింగ్స్ లో షఫాలీ వర్మ 87 పరుగులతో చెలరేగగా, దీప్తి శర్మ 58 పరుగులతో రాణించి స్కోరును 298 పరుగులకు చేర్చారు. భారత్ నిర్దేశించిన 299 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో సౌతాఫ్రికా 246 పరుగులకే కుప్పకూలింది. భారత బౌలర్లలో దీప్తి శర్మ 5 వికెట్లతో మాయాజాలం చేసి సౌతాఫ్రికాను దెబ్బ కొట్టింది. షఫాలీ వర్మ కూడా రెండు వికెట్లు పడగొట్టి తన వంతు సహకారం అందించింది. రెండుసార్లు ఫైనల్ వరకు వచ్చి త్రుటిలో కప్పును చేజార్చుకున్న భారత మహిళలు, ఈసారి ఎక్కడా తడబడకుండా ఆడి 52 ఏళ్ల కలను నెరవేర్చుకున్నారు. భారత క్రీడా చరిత్రలో ఇదొక రికార్డుగా నిలిచిపోతుంది.

## బిగ్ బాష్?లో హొబార్ట్ హరికేన్స్ ప్రభంజనం

ఆస్ట్రేలియా బిగ్ బాష్ లీగ్ కూడా హొబార్ట్ హరికేన్స్ 13 ఏళ్ల తర్వాత తొలిసారి కప్పును సొంతం చేసుకుంది. లీగ్ ప్రారంభమైనప్పటి నుంచి ఒక్కసారి కూడా టైటిల్ గెలవలేదన్న విమర్శలకు ఈ విజయంతో స్వస్తి పలికింది. ఫైనల్ లో సిడ్నీ థండర్ పై 7 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది. మిచెల్ ఓవెన్ కేవలం 42 బంతుల్లోనే 108 పరుగులతో విధ్వంసం సృష్టించి జట్టును గెలిపించాడు. ఈ అదుతే సెంచరీతో హొబార్ట్ 14.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి చరిత్ర సృష్టించింది.

## ఫుట్‌బాల్?లో టోటెన్ హామ్ హిస్టరీ

క్రికెట్?లోనే కాకుండా ఫుట్‌బాల్?లోనూ టోటెన్ హామ్ హాట్ స్పర్ ఎఫ్ సీ 17 ఏళ్ల తర్వాత తమ తొలి మేజర్ టైటిల్?ను గెలుచుకుంది. యూరోపా లీగ్ ఫైనల్?లో మాంచెస్టర్ యునైటెడ్ ను 1-0 తేడాతో ఓడించి ఛాంపియన్?గా నిలిచింది. మ్యాచ్ 42వ నిమిషంలో బ్రెన్నన్ జాన్సన్ చేసిన గోల్ ఆ జట్టుకు చారిత్రక విజయాన్ని అందించింది. 2008 తర్వాత ఒక్క ట్రోఫీ కూడా లేదన్న ముద్రను చెరిపేస్తూ ఆంజ్ పోస్టెకోగ్లో తన రెండో ఏడాదిలోనే టైటిల్ అందిస్తానన్న మాటను నిలబెట్టుకున్నాడు. ఈ విజయంతో స్పర్స్ అభిమానుల దశాబ్దాల నిరీక్షణ ఫలించింది. ఈ విధంగా 2025 సంవత్సరం పలు జట్లకు మర్చిపోలేని విజయాలను అందించింది.

# మెడిటేషన్‌తో మెదడుకు మేలు.. ఆరోగ్యంతోపాటు దీర్ఘాయువు కూడా!!

ధ్యానం చేయడమంటే చాలా మంది కేవలం మంత్రం జపించడం, దేవుడిని తల్చుకోవడం వంటి ఆధ్యాత్మిక భావనే కాదు, అది శారీరక ఆరోగ్యాన్ని భౌతిక మార్గమని, వ్యాయామంలా పనిచేస్తుందని కూడా నిపుణులు అంటున్నారు.



డైలీ కాసేపు మెడిటేషన్ చేస్తే మనసు ప్రశాంతంగా ఉంటుందని, మానసిక దృఢత్వం ఏర్పడుతుందని పెద్దలు చెబుతుంటారు. ఇది మనసును కంట్రోల్లో ఉంచుకునే అదుతేమైన సాధనంగా పేర్కొంటారు. నిశ్శబ్దంగా కూర్చొని, శ్వాసపై ధ్యాస ఉంచుతూ అనవసర ఆలోచనలకు, భావోద్వేగాలకు స్వస్తి పలుకుతూ, చుట్టూ ఉన్న వాతారణంపై అవగాహన పెంచుకునేందుకు సహాయపడే గొప్ప టెక్నిక్ ధ్యానం అని అభివరి?స్తుంటారు. అయితే ఇది మెదడు సామర్థ్యాన్ని, వయస్సు ను కూడా ప్రభావితం చేయడం ద్వారా వృద్ధాప్యాన్ని ఆలస్యం చేస్తుందని అధ్యయనాలు పేర్కొంటున్నాయి.

## ఆరోగ్యం - ఆధ్యాత్మికం

ధ్యానం చేయడమంటే చాలా మంది కేవలం మంత్రం జపించడం, దేవుడిని తల్చుకోవడం వంటి ఆధ్యాత్మిక భావనే కాదు, అది శారీరక ఆరోగ్యాన్ని భౌతిక మార్గమని, వ్యాయామంలా పనిచేస్తుందని కూడా నిపుణులు అంటున్నారు. దేవని నమ్మనివాళ్లు కూడా ఆధ్యాత్మికతో సంబంధం లేకుండానూ మెడిటేషన్ చేయవచ్చు. అంటే ఎవరికి నచ్చిన పద్ధతిలో వారు ఒక విషయంపై మనసును కేంద్రీకరిస్తూ మెడిటేషన్ చేయవచ్చునని నిపుణులు పేర్కొంటున్నారు. నచ్చిన వ్యక్తి, వస్తువు, అందమైన ప్రదేశం, దృశ్యం వంటివి కూడా మెడిటేషన్‌లో మీరు కేంద్రీకరించే అంశాలుగా సెలెక్ట్ చేసుకోవచ్చు. వాటిని మనసులో పునరావృతం చేసుకోవడం, గైడెడ్ ఇమేజరీ వంటి పద్ధతులను అనుసరించడం కూడా ధ్యానంలో ఒక భాగమని నిపుణులు అంటున్నారు.

## పద్ధతి ఏదైనా.. ఫలితం అదే

ఆధ్యాత్మికతో కూడినదైనా, ఆధ్యాత్మికతతో సంబంధలేనిదైనా మనసును ఒక విషయంపై లగ్నం చేయడమే మెడిటేషన్. కాగా ఇది మెదడు సామర్థ్యాన్ని, మెదడు ఆయుష్షను పెంచుతుందని ‘న్యూరో ఇమేజ్’లో పబ్లిషైన ఒక అధ్యయనం పేర్కొన్నది. స్టడీలో భాగంగా పరిశోధకులు దీర్ఘకాలంగా మెడిటేషన్ ప్రాక్టీస్ చేస్తున్న వారిని, అలాగే చేయని వారిని కూడా పరిశీలించడంతోపాటు వారి మెదడుకు సంబంధించిన స్కాన్‌లను విశ్లేషించారు. జీవశాస్త్రపరమైన మెదడు వయస్సును అంచనా వేయడానికి మెషిన్ లెర్నింగ్ మోడల్స్‌ను వినియోగించారు.

## దీర్ఘాయుష్షుకు మార్గం

పరిశోధకులు దీర్ఘకాలంపాటు మెడిటేషన్ ప్రాక్టీస్ చేస్తున్న వ్యక్తుల మెదళ్లను ధ్యానం చేయని వ్యక్తుల మెదళ్లతో పోల్చి చూసినప్పుడు, ధ్యానం చేస్తున్నవారి మెదడు వృద్ధాప్యాన్ని నెమ్మదించిందని, ఎక్కువకాలంపాటు యవ్వనంగా, చురుగ్గా ఉందని గుర్తించారు. 50 ఏండ్ల వయసులో రెండు దశాబ్దాలుగా మెడిటేషన్ చేస్తున్న వారిమెదడు, ఇదే ఏజ్ కలిగి మెడిటేషన్ చేయనివారి మెదడుతో పోల్చి చూడగా.. మెడిటేషన్ చేసేవారి మెదడు సగటున 7.5 సంవత్సరాలు చిన్నదిగా.. అంటే యవ్వనంగా కనిపించిందని పరిశోధకులు వెల్లడించారు. అయితే దీనిపై మరిన్ని పరిశోధనలు కూడా అవసరమని శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

# “ఫ్యాబ్రిక్ కండిషనర్లు“ వాడుతున్నారా? ప్రమాదం పొంచి ఉందంటున్న నిపుణులు!

సువాసన సరే, సమస్యల సంగతో? ఫ్యాబ్రిక్ సాఫ్ట్‌నర్లలో విషయంలో ఈ జాగ్రత్తలు తప్పనిసరి!



ఉతికిన దుస్తులు మరింత తాజాగా ఉండాలని, సువాసన వెదజల్లాలని ఫ్యాబ్రిక్ కండిషనర్లను ఉపయోగిస్తాం. అయితే అవి ఎంత సురక్షితమనే విషయాన్ని మాత్రం పట్టించుకోం. వాటితో ప్రమాదకరమైన రసాయనాలు శరీరంలోకి వెళతాయని, ఆరోగ్య సమస్యలు వస్తాయంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో ఫ్యాబ్రిక్ కండిషర్ వల్ల ఎలాంటి ఆరోగ్య సమస్యలు వస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం!

## ఆరోగ్య సమస్యలు

ఫ్యాబ్రిక్ సాఫ్ట్‌నర్లలోని కాటియోనిక్ సర్ఫెకెంట్లు దుస్తులను మృదువుగా మారుస్తాయి. కానీ, వాటిలోని క్వాటర్నరీ అమ్మోనియం సమ్మేళనాలు (ఋఋఘం), సింథటిక్ ఫ్రాగ్రెన్స్, సిలికాన్స్, వోలటైల్ ఆర్గానిక్ కాంపౌండ్స్ తదితరాల వల్ల ఆస్తమా, అలర్జీ ఇతర శ్వాసకోశ సమస్యలు తలెత్తుతాయి. వీటి నుంచి వచ్చే సువాసన పీల్చడం వల్ల దీర్ఘకాలిక బ్రాంకైటిస్(జష్ట్రతీశీఅఱష ఎతీశీఅష్ట్రఱఎం) వచ్చే ప్రమాదముంది. కొందరిలో శ్వాస ఆడకపోవడం, తల తిరగడం, తలనొప్పి వంటి సమస్యలు తలెత్తుతాయి. తొలి దశలో ఈ లక్షణాలను గుర్తించలేక, రోజువారీ అలసట లేదా ఒత్తిడిగా తోసిపుచ్చుతారు. పిల్లలు, సున్నితమైన చర్మం ఉన్నవారిలో వాపు, దురద, దద్దుర్లు వంటివీ వస్తాయంటున్నారు నిపుణులు. సువాసన-సంబంధిత ఖాజల సాంద్రత పెరగడం వల్ల తలనొప్పి, ఉబ్బసం దాడులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, హృదయ, నాడీ సంబంధిత సమస్యలు, శ్లేష్మ పొర చికాకు, కాంటాక్ట్ డెర్మటైటిస్ వంటి ప్రతికూల చర్మ, శ్వాసకోశ సమస్యలు వస్తాయని అధ్యయనం పేర్కొంది.ఫ్యాబ్రిక్ సాఫ్ట్‌నర్లు ఇథనాల్, క్లోరోఫామ్, బెంజైల్ అసిటేట్ వంటి వీఓసీలను విడుదల చేస్తాయి. ఇవి వాయునాళాలు, ఊపిరితిత్తులకు వాయునాళాలకు నష్టం చేస్తాయి.ొన్ని వీఓసీల వల్ల దీర్ఘకాలంలో రోగనిరోధక శక్తి తగ్గడం, నరాలు దెబ్బతినడం, థైరాయిడ్, క్యాన్సర్ వంటి సమస్యలు వచ్చే ప్రమాదముంది.సువాసన కోసం వినియోగించే కృత్రిమ కారకాల్లో ‘థాలేట్లు’ అనే ప్రమాదకరమైన రసాయనాలుంటాయి. ఇవి టెస్టోస్టిరాన్, ఈస్ట్రోజన్ స్థాయిలను దెబ్బతీస్తాయి. దీంతో సంతానోత్పత్తి సమస్యలతో పాటు మానసిక ఆరోగ్యం ప్రభావితమయ్యే ప్రమాదముందని చీఫ్‌అశీఖుశ్రీ ాఅఎత్ఖుతీఎ శీట వీవఎఅఎఅవ అధ్యయనం పేర్కొంది.మెటబాలిజంపై (జీవక్రియ) ప్రభావం చూపడం ద్వారా బరువు పెరగడం, ఇన్సులిన్ నిరోధకతకు కారణమవుతాయి. చాలా కంపెనీలు సాఫ్ట్‌నర్స్‌లో ఉపయోగించే పదార్థాలను వెల్లడించట్లేదు. దీంతో వాటిలో ఏవి ఉపయోగిస్తారో బయటకు తెలియడం లేదు. వాటికి బదులుగా సహజ పదార్థాలు ఎంపిక చేసుకుంటే ఆరోగ్యానికి మంచిది -డాక్టర్ మధుసూదన పాత్రుడు, ఛాతీ వ్యాధుల వైద్య నిపుణులు కాబోయే అమ్మకు పురిటి నొప్పుల భయం - సిజేరియన్ ప్రసవాలు పెరగడానికి కారణాలివే!

## ఇంట్లోనూ కాలుష్యమే :

ఫ్యాబ్రిక్ సాఫ్ట్‌నర్లలోని థాలేట్లు, ఖాజ, ఇతర రసాయనాలు ఇంట్లోని గాలిలో పేరుకుపోతాయి. ఇవి నెలల తరబడి వాయు కాలుష్యానికి కారణమవుతాయి.వీటి వల్ల దుస్తులపై మైనపు పూతను వదులుతాయి. ఇవి పరుపులు, ఫర్నిచర్, చర్మంపైకి చేరతాయి. నీటిని శోషించుకునే గుణాన్ని తగ్గిస్తాయి. దుస్తులపై ఉన్న సిలికాన్ అవశేషాలు పూర్తిగా తొలగిపోవడానికి కొన్ని సంవత్సరాలు పడుతుంది. ఆ దుస్తులు వేసుకున్నప్పుడు వాటిపై మిగిలి ఉన్న అవశేషాలు చర్మంపైకి చేరే ప్రమాదముంది.ఇవి ఎసిటాల్డిహైడ్, ఫార్మాల్డిహైడ్ తదితర కాలుష్య కారకాలను మారుస్తాయి. ఇవి అనేక ఆరోగ్య సమస్యలను కారణమవుతాయి. ఈ ప్రమాదకరమైన రసాయనాలు సులభంగా విచ్ఛిన్నం కావు. సరస్సులు, నదులు, సముద్రాల్లోకి చేరి జలచరాలకూ హాని కలిగిస్తాయి. వీటి అవశేషాలు మట్టిలో కూడా అంత త్వరగా కలిసిపోవు.

## సంక్లిష్ట రసాయన మిశ్రమాలు :

ఫ్యాబ్రిక్ సాఫ్ట్‌నర్లు 1960 సంవత్సరంలో మార్కెట్లోకి వచ్చాయి. అప్పుడు లాండ్రీ డిటర్జెంట్లలో కాఠిన్యత ఎక్కువగా ఉండేది. ఇప్పుడు అందుబాటులో ఉన్న డిటర్జెంట్లు తేలికపాటివి. వీటికి ఫాబ్రిక్ కండిషనర్లు అవసరం లేదని అధ్యయనాలు పేర్కొంటున్నాయి. సువాసనలు ఉత్పత్తి చేయడానికి వాటిలో సంక్లిష్టమైన రసాయన మిశ్రమాలు వాడుతారు. వాటిలో కొన్ని మాత్రమే సహజ పదార్థాలు. చాలా ఫ్రాగ్రెన్స్ ప్రయోగశాలలో పెట్రోలియం ఆధారిత సమ్మేళనాల నుంచి తయారవుతాయి. దుస్తులు ఉతికిన తర్వాత ఈ రసాయనాలు ఆవిరైపోవు. దుస్తులకు అంటుకుని, రోజుల తరబడి తాజా సువాసన ఇచ్చేలా తయారు చేస్తారు. సువాసన ఎక్కువ సేపు ఉంచేలా తరచూ వాడే రసాయనాల్లో థాలేట్‌లు ఒకటి. ఇందులో సువాసన కలిగించే అణువులు త్వరగా విచ్ఛిన్నం కాకుండా అడ్డుకుంటాయి.

## సహజ పదార్థాలే మేలు :

ప్రమాదకరమైన రసాయనాలకు బదులుగా దుస్తుల సువాసన కోసం సహజ పదార్థాలు వినియోగించవచ్చు. వైట్ వెనిగర్ వాడటం వల్ల దుస్తులు మృదువుగా మారతాయి. దుర్వాసన, అవశేషాలు లాంటివి తొలగిపోతాయి. అవసరమైతే బేకింగ్ సోడా వినియోగించవచ్చు.ఉన్నితో చేసిన డ్రయర్ బాల్స్ దుస్తులను మృదువుగా మారుస్తాయి. వీటికి కొన్ని చుక్కల స్వచ్ఛమైన ఎసెన్షియల్ ఆయిల్స్ చేరిస్తే సహజ సువాసనలు వస్తాయి.ప్లాంట్ బేస్డ్ డిటర్జెంట్లు వినియోగిస్తే హానికరమైన రసాయనాలు లేకుండా దుస్తులు శుభ్రంగా, మృదువుగా మారతాయి. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# నెహ్రూ స్టేడియం కూల్చివేతకు గ్రీన్ సిగ్నల్

## 60 ఏళ్ల చరిత్ర కనుమరుగు కొత్త నిర్మాణానికి పేరు మార్చే ఛాన్స్!


అసోం క్రీడా చరిత్రలో కీలకమైన నెహ్రూ స్టేడియం కూల్చివేతకు రంగం సిద్ధం- ఫిఫా, ఒలింపిక్ ప్రమాణాలతో కొత్త స్టేడియం నిర్మాణం కోసంరూ. 765 కోట్లు కేటాయింపు- 1962లో ప్రారంభమైన మైదానం



అసోం క్రీడా చరిత్రలో ఒక శకం ముగియబోతోంది. దాదాపు 60 ఏళ్ల పాటు ఎన్నో అదుతే ఘట్టాలకు వేదికగా నిలిచిన గువాహటిలోని నెహ్రూ స్టేడియం త్వరలోనే కనుమరుగు కానుంది. అసోం క్రీడలకు ఒక గుండెలా నిలిచిన ఈ స్టేడియాన్ని పూర్తిగా కూల్చివేసి, దాని స్థానంలో అత్యాధునిక హంగులతో కొత్త స్టేడియాన్ని నిర్మించడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఈ భారీ మార్పుకు అసోం క్యాబినెట్ తాజాగా ఆమోదం తెలిపింది. పాత జ్ఞాపకాలను చెరిపేసి సరికొత్త ప్రపంచ స్థాయి స్పోర్ట్స్ కాంప్లెక్స్?గా దీన్ని మార్చబోతున్నారు. భారీ బడ్జెట్?తో కొత్త నిర్మాణం ప్రస్తుతం ఉన్న పాత నిర్మాణాలను పూర్తిగా తొలగించి, ఫిఫా అలాగే ఒలింపిక్ ప్రమాణాలకు తగ్గట్లుగా ఈ కొత్త స్టేడియాన్ని తీర్చిదిద్దనున్నారు. ఇందుకోసం అసోం ప్రభుత్వం ఏకంగా రూ. 765 కోట్లు కేటాయించింది. ఈ రీడెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ పనులను ప్రముఖ నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టి దక్కించుకుంది. పాత స్టేడియం స్థానంలో ఫుట్ బాల్ గ్రౌండ్, ప్రాక్టీస్ ఫీల్డ్స్, ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ వంటి ఆధునిక సౌకర్యాలు రాబోతున్నాయి. అయితే కొత్త స్టేడియానికి పేరు మార్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.నెహ్రూ పేరిట ఆరు దశాబ్దాల క్రితం అసలు ఈ స్టేడియం కథ 1962లో మొదలైంది. 1962 జూలై 16న అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పేరు మీద దీన్ని ప్రారంభించారు. దాదాపు 20 ఎకరాల విస్తీర?ంలో నిర్మించిన ఈ స్టేడియం అప్పట్లో ఈశాన్య భారతంలోనే అతిపెద్ద ఔట్ డోర్ స్టేడియంగా పేరు తెచ్చుకుంది. అసోం క్రికెట్ అసోసియేషన్?కు, అక్కడి క్రీడాకారులకు ఇది ఎంతోకాలం ప్రధాన కేంద్రంగా సేవలు అందించింది. రాధా గోవింద బారువా వంటి ప్రముఖులు దీని నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు.దిగ్గజాలు ఆడిన మైదానంక్రికెట్ అభిమానులకు ఈ స్టేడియంతో విడదీయరాని అనుబంధం ఉంది. 1983లో ఇక్కడ భారత్, వెస్టిండీస్ మధ్య తొలి వన్డే మ్యాచ్ జరిగింది. మొత్తంగా 14 అంతర్జాతీయ వన్డేలకు ఈ మైదానం ఆతిథ్యం ఇచ్చింది. సచిన్ తెందూల్కర్, కపిల్ దేవ్, సునీల్ గావస్కర్, వివియన్ రిచర్డ్స్, సౌరభ్ గంగూలీ వంటి దిగ్గజాలు ఇక్కడ ఆడారు. చివరిసారిగా 2010లో భారత్- న్యూజిలాండ్ మధ్య ఇక్కడ మ్యాచ్ జరిగింది. కేవలం క్రికెట్ మాత్రమే కాకుండా ఫుట్ బాల్ చరిత్ర కూడా ఈ స్టేడియానికి ఉంది.క్రీడలకే కాదు- సాంస్కృతిక వేదిక కూడా!కేవలం క్రికెట్, ఫుట్?బాల్ మాత్రమే కాకుండా బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, హాకీ, జూడో వంటి అనేక క్రీడలకు ఇది ప్రధాన వేదికగా నిలిచింది. అసోం స్పోర్టింగ్ లైఫ్?కు ఇది సెంటర్ పాయింట్ అని చెప్పవచ్చు. క్రీడలతో పాటు లతా మంగేష్కర్, మహమ్మద్ రఫీ వంటి గాయకుల కచేరీలు, రాజకీయ సభలు కూడా ఇక్కడ జరిగాయి. గత ఆరు దశాబ్దాలుగా అసోం ప్రజల సామాజిక జీవితంలో ఈ నెహ్రూ స్టేడియం ఒక భాగమైపోయింది. ఇప్పుడు పునర్నిర్మాణ పనుల కోసం డిసెంబర్ 25 లోపు స్టేడియం కాంప్లెక్స్?లోని ఆఫీసులన్నీ ఖాళీ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. కొత్తగా రాబోయే స్టేడియంలో సుమారు 25 వేల మంది కూర్చునే సామర్థ్యం ఉంటుంది. ఆడిటోరియం, స్పోర్ట్స్ హాస్టల్, కమర్షియల్ స్పేస్ లు కూడా ఇందులో ఉంటాయి. పాత స్టేడియం కూలిపోయినా, అది మిగిల్చిన క్రీడా జ్ఞాపకాలు మాత్రం చరిత్ర పుటల్లో ఎప్పటికీ నిలిచి ఉంటాయి.

# శరీరంలో ఈ లక్షణాలు కనిపిస్తే బీ కేర్‌ఫుల్.. రక్తహీనత వెంటాడుతున్నట్టే!

అధిక అలసట, చిన్న చిన్న పనులకే నీరసించిపోవడం వంటి లక్షణాలు రక్తహీత వల్ల కలిగే లక్షణాలు కావచ్చునని నిపుణులు చెబుతున్నారు.



శరీరంలో ఈ లక్షణాలు కనిపిస్తే బీ కేర్‌ఫుల్.. రక్తహీనత వెంటాడుతున్నట్టే! అనుకోకుండా కళ్లు తిరుగుతున్నాయా? ఏదైనా వర్క్‌లో ఉన్నప్పుడు కొంచెం స్ట్రెస్ ఫీల్ అవ్వగానే తలనొప్పి వేధిస్తోందా? అయితే అది కేవలం ఒత్తిడి వల్లనే కాకపోవచ్చు. మీ శరీరంలో రక్తహీనతవల్ల కూడా ఇలా జరిగే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా మహిళల్లో, పిల్లల్లో ఈ సమస్య అధికంగా కనిపిస్తూ ఉంటుంది. చిన్న సమస్యే కదా అని నిర్లక్ష్యం చేస్తే తీవ్రమైన అనారోగ్యాలకు దారితీస్తుంది. కాబట్టి లక్షణాలు కనిపించగానే అలర్ట్ అవ్వాలంటున్నారు నిపుణులు. ఇంకా ఏయే లక్షణాలు కనిపిస్తాయి? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు చూద్దాం. యెస్.. హెల్తీగా ఉండాలంటే శరీరంలో తగినంత రక్తం ఉండాలి. ఎర్ర రక్త కణాలు హిమోగ్లోబిన్‌ను ఉత్పత్తి చేయడంవల్ల ఇది సాధ్యం అవుతుంది. అయితే వాటి పనితీరు మందగించినప్పుడు, సరిగ్గా రక్తాన్ని ఉత్పత్తి చేయలేవు. దీనివల్ల రక్తహీనత ఏర్పడుతుంది. సాధారణంగా శరీరానికి అందే పోషకాల్లో ఐరన్ లోపించడంవల్ల ఇలాంటి ప్రాబ్లమ్స్ వస్తుంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

## కళ్లు తిరగడం, నిద్రలేమి

తరచుగా తలనొప్పి రావడం, కళ్లు తిరగడం, నిద్రపట్టకపోవం వంటి లక్షణాలు శరీరంలో తగినంత రక్తం లేనప్పుడు కనిపిస్తాయి. జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోవచ్చు. అలాగే కొందరిలో ఛాతీలో నొప్పిగా అనిపించడం, గుండె వేగంగా కొట్టుకోవడం వంటి ఇబ్బందులు తలెత్తుతాయి. ఊపిరి తీసుకోవడం కష్టంగా మారుతుంది. ఏకాగ్రత లోపించడం, తరచుగా అలసట, చిన్న చిన్న పనులకే నీరసించిపోవడం వంటివి రక్తహీతన ఉన్నవారిలో సాధారణంగా కనిపించే సింప్టమ్స్. ఇలాంటప్పుడు రక్తాన్ని ప్రొడ్యూస్ చేయగల పోషకాహారాలు తీసుకోవాలంటున్నారు నిపుణులు. అవసరం అయితే వైద్య నిపుణులను సంప్రదించాలి.

## కాళ్లు, చేతుల్లో వణుకు

పిల్లల్లో రక్తహీనత విషయానికి వస్తే వారు ఆహారం తినడానికి ఆసక్తి చూపకపోవచ్చు. కొంతమంది పిల్లలు మట్టి, సున్నం, చాక్ పీస్ వంటివి తినడానికి ఇష్టపడుతుంటారు. కొందరు పెద్దల్లోనూ ఇలాంటి కోరికలు కలుగవచ్చు. దీంతోపాటు తరచుగా కాళ్లు, చేతులు అకారణంగా తిమ్మిరి పట్టడం, అకారణంగా అప్పుడప్పుడు వణకడం వంటి లక్షణాలు ఉంటాయి. మరి కొందరు రాత్రిపూట తరచుగా కాళ్లను కదిలిస్తూనే ఉంటారు. దీనిని రెస్ట్‌లెస్ లెగ్ సింద్రోమ్ అని కూడా అంటారు. రక్తహీనత ఉన్నవారిలో, బాడీలో ఐరన్ లోపం వల్ల ఈ సమస్య తలెత్తుతుంది.

## జుట్టు రాలడం, ఆందోళన

జుట్టు చిట్లిపోవడం లేదా రాలడం వంటి ఇబ్బందులు తరచుగా ఎదుర్కొంటున్నట్లయితే కూడా రక్తహీనత వల్లే కావచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. అలాగే సాధారణ గది ఉషో?గ్రతవద్ద కూడా చలి పెట్టడం, ఆందోళనగా అనిపించడం వంటివి కూడా రక్తహీనత లక్షణాలుగా పేర్కొంటున్నారు. వీటిని గుర్తిస్తే వెంటనే నిర్ధారణ పరీక్షలు చేయించుకొని వైద్య నిపుణుల సలహాలను పాటించాలి. ఆహారాల విషయానికి వస్తే నట్స్, ప్రూన్, పచ్చి బఠానీలు, తృణ ధాన్యాలు, పాలు, గుడ్లు, మాంసం, ఆప్రికాట్, బ్రోకలీ, ఎండు ద్రాక్షతోపాటు సీజనల్ కూరగాయలు, పండ్లు వంటివి తింటూ ఉండటంవల్ల రక్తహీతన సమస్యను అధిగమించవచ్చు.

## లిగమనిక :

పైవార్తలోని సమాచారం ఇంటర్నెట్ ఆధారంగా సేకరించబడింది. వైద్య నిపుణుల ప్రత్యక్ష సలహాలకు ప్రత్యామ్నాయం కాదు. అనుమానాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించగలరు.

# పింక్‌లో అందాల రాశి జోరు



దాంతో బాలీవుడ్ వైపు ఈ అమ్మడు చూస్తుందా అనే టాక్ వినిపిస్తుంది. అందాల రాశి సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్‌గా అందమైన ఫోటోలు షేర్ చేస్తుంది. తెలుగు ప్రేక్షకులకు ఊహలు గుసగుసలాడే సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ రాశి ఖన్నా. తక్కువ సమయంలోనే మంచి సినిమాల్లో, యంగ్ స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశాలు దక్కించుకున్న ముద్దుగుమ్మ తెలుగుతో పాటు తమిళ్, హిందీ భాషల్లోనూ నటించడం జరిగింది. ఈ మధ్య కాలంలో తెలుగులో కంటే ఎక్కువగా తమిళ్, హిందీ భాషల్లో నటించేందుకు ఆసక్తి చూపిస్తోంది. టాలీవుడ్‌లో ఎన్నాళ్లు చేసినా ఆశించిన స్థాయిలో పెద్ద ఆఫర్లు రావడం లేదు. దాంతో బాలీవుడ్ వైపు ఈ అమ్మడు చూస్తుందా అనే టాక్ వినిపిస్తుంది. అందాల రాశి సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్‌గా అందమైన ఫోటోలు షేర్ చేస్తుంది. తాజాగా పిక్ డ్రెస్‌లో తన అందాన్ని చూపించడం ద్వారా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నడుము అందం చూపిస్తూ క్లీ వేజ్ షో తో చూపు తిప్పనివ్వని ఈ అమ్మడి ఫోటోలకు మంచి స్పందన దక్కింది. రెగ్యులర్‌గా రాశి ఖన్నా సోషల్ మీడియాలో అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. అయితే ఈసారి అంతకు మించి అందంగా ఈ అమ్మడి అందాలు ఉన్నాయంటూ అభిప్రాయం వ్యక్తం అవుతోంది. నడుము అందం చూపించడం ద్వారా కవ్విస్తున్న రాశి ఖన్నా బాలీవుడ్‌లో మెల్ల మెల్లగా పాతుకు పోయేందుకు ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలు రెగ్యులర్‌గా సోషల్ మీడియా ద్వారా షేర్ చేయాల్సిందిగా అభిమానులు కోరుకుంటున్నారు. గత సంవత్సరం బాలీవుడ్ మూవీ యోధతో పాటు తమిళ్ మూవీ అరణ్మైయ్ 4 సినిమాలోనూ నటించింది. ఆ సినిమాలో తమన్నాతో సమానంగా అందాల ఆరబోత చేసి ప్రేక్షకులను మెప్పించింది. ఆ తర్వాత మరో హిందీ సినిమాతో ఏడాది చివర్లో వచ్చింది. హిందీలో ఇప్పటి వరకు కమర్షియల్‌గా పెద్ద హిట్ పడకున్నా ఈ ఏడాదిలోనూ రెండు మూడు సినిమాలు చేసే అవకాశాలు వచ్చాయి. అందులో ఒకటి రెండు సినిమాలు ఇప్పటికే షూటింగ్ ప్రారంభం అయ్యిందని తెలుస్తోంది. తెలుగులో ఇంతకు ముందు వరుసగా సినిమాలు చేసిన ఈ అమ్మడు ఈ మధ్య కాలంలో కాస్త తక్కువ సినిమాలు చేస్తుంది. టాలీవుడ్‌లో ప్రస్తుతం ఈ అమ్మడు ఒకే ఒక్క సినిమా చేస్తుంది. ఆ సినిమా షూటింగ్ పూర్తి కావడానికి మరికొంత సమయం పడుతుందని తెలుస్తోంది. ఇదే సమయంలో రాశి ఖన్నా తమిళ్‌తో పాటు హిందీలోనూ బిజీగా ఉంది. ముందు ముందు రాశి ఖన్నా నుంచి తెలుగు సినిమాలు వస్తాయా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గతంతో పోల్చితే రాశి ఖన్నాకు టాలీవుడ్‌లో క్రేజ్ తగ్గింది అనిపిస్తుంది. కానీ బాలీవుడ్‌లో వరుసగా ఒకటి రెండు సినిమాలు సక్సెస్ అయితే కచ్చితంగా రాశి ఖన్నాను మళ్లీ తెలుగు ఫిల్మ్ మేకర్స్ సంప్రదిస్తారనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. తెలుగులో రాశి ఖన్నా మళ్లీ బిజీ కావాలని

# చీరకట్టులో అందాల రాక్షసి వయ్యారాలు



వ్వాటే లుక్స్! పీచ్ కలర్ చీరలో మెల్లగా మెరిసిపోతూ కనిపించిన లావణ్య ఫోటోస్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 'అందాల రాక్షసి' సినిమాతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న లావణ్య, తన అందం, అభినయంతో ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆమె కెరీర్ ప్రారంభంలోనే వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకులను అలరించడంలో సక్సెస్ అయ్యారు. ఇక తాజాగా తన ట్రెడిషనల్ లుక్‌తో మళ్లీ సోషల్ మీడియాలో హీటెక్కించిన విధానం వైరల్ అవుతోంది. పీచ్ కలర్ చీరలో మెల్లగా మెరిసిపోతూ కనిపించిన లావణ్య ఫోటోస్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చీరకట్టులో ఆమె అందం అభిమానులను ఆకర్షిస్తోంది. ఈ లుక్‌లో సింప్లిసిటీకి గ్లామర్ జోడించి తనదైన స్టైల్‌ను చూపించారు. లావణ్య త్రిపాఠి తన డ్రెస్సింగ్ చాయిస్‌తో ఎల్లప్పుడూ ప్రత్యేకమై నిలుస్తారు, ఈ సారి కూడా అదే ప్రూవ్ అయ్యింది. మెకప్ చాలా సాఫ్ట్‌గా ఉండగా, ఆమె సొగసైన జడ ధరించిన చెవిపోగులు, హుందాతనానికి తార్కాణంగా నిలిచాయి. అవకాశాలు తగ్గినా, సోషల్ మీడియాలో మాత్రం ఆమె క్రేజ్ తగ్గడం లేదు. ఇన్‌స్టాగ్రామ్‌లో లావణ్య తరచుగా తన అందాలను మెరిపిస్తూ, ఫ్యాన్స్‌ను కనువిందు చేస్తుంటారు. ఇటీవలనే ఆమె మెగా ఫ్యామిలీ కోడలిగా మారి కొత్త జీవితంలో అడుగు పెట్టారు. ప్రొఫెషనల్ లైఫ్‌ను, పర్సనల్ లైఫ్‌ను సమన్వయం చేస్తూ కెరీర్‌లో మరో హిట్ కోసం సిద్ధమవుతున్నారు. ఆమె గత చిత్రాల విషయానికి వస్తే, 'మిస్టర్,' 'సోగ్గాడే చిన్ని నాయన,' 'భలే భలే మగాడివోయ్' వంటి బ్లాక్ బస్టర్స్ ఆమె కెరీర్‌కు మంచి బూస్ట్ ఇచ్చాయి. ప్రస్తుతం 'సతీ లీలావతి' అనే ప్రాజెక్ట్‌తో బిజీగా ఉన్నారు. ఈ సినిమా ఆమెకు మరింత గుర్తింపు తీసుకొస్తుందని సినీ వర్గాలు ఆశిస్తున్నాయి. టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్‌ను నిలబెట్టుకున్న లావణ్య, పలు భాషల్లో కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ట్రెడిషనల్ లుక్‌తో అలా మెరిసిపోయిన ఈ ఫోటోలు, మరోసారి ఆమె తన అందాన్ని ఎలా ప్రదర్శించాలో చూపిస్తున్నాయి. 'సతీ లీలావతి'తో మరోసారి ప్రేక్షకులను మెప్పించే పనిలో ఉన్న లావణ్య త్రిపాఠి, ఫ్యాన్స్‌ను మరింతగా ఆకట్టుకుంటారనే ఆశాభావం ఉంది. చూడాలి మరి అమ్మడు ఎంతవరకు సక్సెస్ అందుకుంటుందో.

# ఆంధ్రాలో 15 కోట్లకి థీయాట్రికల్ రైట్స్

విక్టరీ వెంకటేష్ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన 'సంక్రాంతికి వస్తున్నాం' మూవీ జనవరి 14న థియేటర్స్ లోకి వస్తోంది. దిల్ రాజు ఈ చిత్రాన్ని నిర్మించారు. అనిల్ రావిపూడి ఈ చిత్రాన్ని చాలా వేగంగా కంప్లీట్ చేసేసాడు. అలాగే పెద్దగా వేస్ట్ అవుట్ ఫుట్ లేకుండా చాలా షార్ప్ గా కంటెంట్ ని తెరకెక్కించాడని రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో దిల్ రాజు క్లారిటీ ఇచ్చాడు. పక్కా ప్లానింగ్ తో వెళ్లడం వలన చాలా తొందరగా ఫినిష్ అయిపోయిందట. ఇదిలా ఉంటే ఈ మూవీ జనవరి 14న థియేటర్స్ లోకి వస్తోంది. అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ కమర్షియల్ ఎంటర్టైనర్ గా తెరకెక్కిన ఈ సినిమా సంక్రాంతి కుటుంబ ప్రేక్షకులకి బాగా చేరువ అవుతుందని అనుకుంటున్నారు. విక్టరీ వెంకటేష్ కూడా చాలా రోజుల తర్వాత పూర్తిస్థాయిలో ఈ సినిమాలో వినోదాన్ని పండించారు. అతనికి తోడు ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి కూడా అదిరిపోయే రేంజ్ లో ఎంటర్టైన్మెంట్ జెనరేట్ చేసినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఈ సినిమాపై తెలుగు రాష్ట్రాలలో చాలా తక్కువ బిజినెస్ జరిగినట్లు తెలుస్తోంది. నైజాంలో దిల్ రాజు స్వయంగా ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారు. ఇక ఆంధ్రాలో 15 కోట్లకి థీయాట్రికల్ రైట్స్ అమ్మేశారు. ఇక సీడెడ్ 5 కోట్లకి సేల్ చేశారు. అంటే 50 కోట్ల కంటే తక్కువ బ్రేక్ ఈవెన్ టార్గెట్ తోనే ఈ చిత్రం థియేటర్స్ లోకి వస్తోంది. ఇప్పటికే మూవీపైన పాజిటివ్ బజ్ నడుస్తోంది. మినిమమ్ బాగుందనే టాక్ వస్తే ఈ సినిమా కమర్షియల్ సక్సెస్ అందుకొని భారీ లాభాలు కొల్లగొట్టడం గ్యారెంటీ అని అనుకుంటున్నారు. విక్టరీ వెంకటేష్ కూడా సాలిడ్ సక్సెస్ కోసం వెయిట్ చేస్తున్నాడు. ఈ మూవీ సక్సెస్ అయితే అతని మార్కెట్ రేంజ్ కూడా పెరుగుతుంది. ఇప్పటికే రాజమౌళి తర్వాత తెలుగులో వరుస హిట్స్ అందుకున్న డైరెక్టర్ గా అనిల్ రావిపూడి ఉన్నారు. ఈ మూవీ సక్సెస్ అందుకుంటే నెక్స్ట్ మెగాస్టార్ చిరంజీవితో అనిల్ రావిపూడి చేయబోయే సినిమాపై అంచనాలు మరింత పెరగడం ఖాయం. అది కూడా అవుట్ అండ్ అవుట్ కమర్షియల్ ఎంటర్టైనర్ గానే ఉండబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. దిల్ రాజుకి వరుస సక్సెస్ లు ఇచ్చిన అనిల్ రావిపూడి దీంతో మరో హిట్ ని అందిస్తాడో లేదో వేచి చూడాలి.




## గూఢచారి 2: సీక్రెట్ మిషన్ లో
# టాలెంటెడ్ బ్యూటీ

తాజాగా ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ వామికా గబ్బిని కీలక పాత్ర కోసం ఎంపిక చేసినట్లు మేకర్స్ కన్ఫర్మ్ చేశారు. అడివి శేష్ హీరోగా పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీలో తెరకెక్కుతోన్న భారీ బడ్జెట్ చిత్రం 'గూఢచారి 2'. 'గూఢచారి'కి సీక్వెల్ గా ఈ సినిమాని తెరకెక్కిస్తున్నారు. ఇక వినయ్ కుమార్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ సినిమాకి అడివి శేష్ కథ అందించారు. పాన్ ఇండియా రేంజ్ లో రెడీ అవుతోన్న ఈ ప్రాజెక్ట్ ని మొదటి సినిమా కంటే మూడు రేట్లు ఎక్కువ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. పీపుల్స్ మీడియాతో పాటుగా అభిషేక్ అగర్వాల్, ఏకే ఎంటర్టైన్మెంట్స్ కూడా ఇందులో భాగం కావడం విశేషం. కచ్చితంగా అడివి శేష్ 'గూఢచారి 2'తో కూడా ఆడియన్స్ ని థ్రిల్ చేస్తాడని అనుకుంటున్నారు. మూవీ షూటింగ్ ఎప్పుడో స్టార్ట్ అయ్యింది. అయితే కొన్ని కీలక పాత్రల కోసం కొంతమంది టాలెంటెడ్ నటీనటులను తీసుకుంటున్నారు. తాజాగా ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ వామికా గబ్బిని కీలక పాత్ర కోసం ఎంపిక చేసినట్లు మేకర్స్ కన్ఫర్మ్ చేశారు. అడివి శేష్ తో కలిసి ఆమె ఉన్న ఫోటోని షేర్ చేసి అఫీషియల్ గా వామికా ఈ చిత్రంలో భాగమైనట్లు చెప్పారు. ఫీమేల్ లీడ్ కోసమే ఆమెని ఎంపిక చేసినట్లు టాక్ వినిపిస్తోంది. 2007లోనే నటిగా కెరియర్ స్టార్ట్ చేసిన వామిక గబ్బి ఆరంభంలో సైడ్ క్యారెక్టర్స్, ఫ్రెండ్ రోల్స్ చేస్తూ వచ్చేది. తరువాత లీడ్ యాక్టర్ గా మారింది. తెలుగులో ఆమె సుధీర్ బాబుకి జోడీగా 'భలే మంచి రోజు' అనే సినిమాలో నటించింది. ఈ సినిమా కమర్షియల్ హిట్ అయ్యింది. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో ఆ సినిమా తెరకెక్కింది. తరువాత తమిళంలో ఓ చిత్రంలో నటించింది. అయితే ఈ బ్యూటీ ఎక్కువగా పంజాబీ, హిందీ సినిమాలలోనే నటిస్తోంది. రీసెంట్ గా హిందీలో రిలీజ్ అయిన 'బేబీ జాన్' చిత్రంలో వామికా గబ్బి హీరోయిన్ గా చేసింది. అయితే ఈ మూవీ కమర్షియల్ సక్సెస్ కాలేదు. ఇప్పుడు ఊహించని విధంగా ఏకంగా పాన్ ఇండియా ప్రాజెక్ట్ అయిన 'గూఢచారి 2'లో లీడ్ యాక్టర్ గా ఎంపిక కావడం విశేషం. కచ్చితంగా ఈ సినిమా ఆమెకి కమర్షియల్ బ్రేక్ ఇచ్చే అవకాశం ఉందని అనుకుంటున్నారు. అడివి శేష్ ఈ ప్రాజెక్ట్ పైన చాలా నమ్మకంతో ఉన్నారు. మేజర్ తో పాన్ ఇండియా రేంజ్ లో సూపర్ సక్సెస్ అందుకున్న అడివి శేష్ 'గూఢచారి 2'తో మరో గ్రాండ్ విక్టరీ అందుకోవాలని అనుకుంటున్నాడు. అందుకే బాలీవుడ్ క్యాస్టింగ్ ని ఈ మూవీ కోసం ఎంపిక చేస్తున్నారు. ఇక 'గూఢచారి 2' మూవీలో ఇమ్రాన్ హష్మీ ప్రతినాయకుడిగా కనిపించబోతున్నాడు. అతని పాత్ర చాలా పవర్ ఫుల్ గా ఉండబోతోందని తెలుస్తోంది. ఇమ్రాన్ హష్మీ ఈ చిత్రంతో పాటు పవన్ కళ్యాణ్ పాన్ ఇండియా మూవీ 'ఓజీ'లో కూడా ప్రతినాయకుడిగా నటిస్తున్నాడు.




# 2025 ఆస్కార్ లో కంగువ సంచలనం!




అయితే ఏ కేటగిరీలో ఎంపికైంది అన్నది మాత్రం వెల్లడించలేదు. దీనికి సంబంధించి పూర్తి సమాచారం రావాల్సి ఉంది. సూర్య కథానయకుడిగా శివ దర్శకత్వంలో తెరెక్కిన పాన్ ఇండియా చిత్రం -కంగువ- 2025 ఆస్కార్ కి ఎంట్రీ లభించింది. పలు హాలీవుడ్ సినిమాల జాబితాలో కంగువ ఉన్నట్లు మనోబాల విజయ్ బాలన్ ట్విటర్ వేదికగా వెల్లడించారు. దీంతో కంగువ నెట్టింట సంచలనంగా మారింది. పిరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్ గా భారీ అంచనాల మధ్య ఈ చిత్రం పాన్ ఇండియాలో ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. కానీ అంచనాలు అందుకోవడంలో సినిమా ఘోరంగా విఫలమైంది. ఏ భాషలోనూ సినిమాకు మంచి రెస్పాన్స్ రాలేదు. చివరికి తమిళనాడులో కూడా అభిమానుల్ని అలరించలేకపోయింది. సూర్య కెరీర్ లోనే తొలి భారీ బడ్జెట్ చిత్రం సహా పాన్ ఇండియా చిత్రం కూడా ఇదే. ఈ సినిమా కేవలం 100కోట్లు వసూళ్లు మాత్రమే సాధించింది. కానీ బడ్జెట్ మాత్రం భారీగా అయింది. 300-350 కోట్ల ఖర్చు చేసినట్లు ప్రచారంలో ఉంది. అంటే ఈ సినిమా ఎంతగా నష్టాలు తెచ్చి పెట్టిందో చెప్పొచ్చు. నవంబర్ 14న సినిమా ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. కానీ తొలి షోతోనే నెగిటివ్ టాక్ వచ్చేసింది. అయితే ఇప్పుడీ సినిమా అస్కార్ ఎంట్రీకి లభించడం ఆసక్తికరంగా మారింది. ఆస్కార్ సహా ఇతర అవార్డుల ఎంట్రీకి సక్సెస్ తోనూ..వసూళ్లతోనూ సంబంధం లేదు. వివిధ కేటగిరీల నుంచి సినిమాలు అవార్డులకు నామినేట్ అవుతుంటాయి. ఆ కోవలో కంగువ ఆస్కార్ బరిలో నిలిచింది. అయితే ఏ కేటగిరీలో ఎంపికైంది అన్నది మాత్రం వెల్లడించలేదు. దీనికి సంబంధించి పూర్తి సమాచారం రావాల్సి ఉంది. అయితే ఈ సినిమాపై ప్రముఖ సౌండ్ ఇంజినీర్, ఆస్కార్ అవార్డ్ గ్రహీత రసూల్ పూకుట్టి కంగువ రిలీజ్ అనంతరం సౌండింగ్ పై సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. సౌండ్ మిక్సింగ్ సరిగ్గా జరగలేదని, డైలాగుల్లో క్లారిటీ లేదన్నారు. ఇలాంటి మన జనాదరణ పొందిన చిత్రాలలో సౌండ్ గురించి రివ్యూ ను చూడటం చాలా నిరుత్సాహ పరుస్తుందని వ్యాఖ్యానించారు.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com